జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
94402 31967

రంగారెడ్డి | మంగళవారం 1 సెప్టెంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 53 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail : prajajyothidaily@gmail.com

# రెచ్చిపోయిన ఇసుక మాఫియా..



## చెన్నారం వాగులో యథేచ్ఛగా ఫిల్టర్ ఇసుక దందా

## అధికారుల కనుసైగల్లోనే ఇసుక మాఫియా



**తలకొండపల్లి,ఆగస్టు 31(ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని చెన్నారం గ్రామ సమీప వాగులో ఫిల్టర్ ఇసుక మాఫియా చెలరేగిపోతోంది.గత కొద్ది రోజులుగా యథేచ్ఛగా వాగులోకి జేసీబీలను దింపి అక్రమంగా ఫిల్టర్ ఇసుకను తోడేస్తున్నారు.రోజూ సాయంత్రం అయ్యేసరికి వాగు వద్దకు చేరుకునే ఇసుక మాఫియా,అర్ధరాత్రి వరకు ట్రాక్టర్లు,లారీలతో ఇసుకను తరలిస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నారు.ఒక్క ట్రాక్టర్ ఇసుకను రూ.4 వేల నుండి రూ.5 వేల వరకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది.వాగులో లోతుగా తవ్వకాలు అలాగే కృత్రిమ ఇసుకను తయారు చేస్తూ భూగర్భ జలమట్టం పడిపోయి,రైతుల బోర్లు ఎండిపోతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.పర్యావరణానికి కూడా తీవ్ర నష్టం వాటిల్లుతోందని తెలుస్తోంది.ఇంత జరుగుతున్నా రెవెన్యూ,మైనింగ్ అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని,ఇసుక మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు..

**అధికారుల తీరుపై అనుమానాలు?**

ప్రతిరోజూ కళ్ల ముందే లారీలు తిరుగుతున్నా రెవెన్యూ,మైనింగ్,పోలీస్ యంత్రాంగం కేవలం తూతూ మంత్రంగా చర్యలకే పరిమితమవుతుండటం గమనార్హం.గత వారంరోజుల క్రితం కందుకూర్ ఆర్డిఓ నుండి అధికారులకు ఇసుక మాఫియా తలకొండపల్లిలో చెలరేగిపోతున్నట్లు వాటిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు లేఖ రాసిన కథనాన్ని ప్రజాజ్యోతి ప్రచురించిన పట్టించుకోవడంలేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.కృత్రిమ ఇసుకను తయారుచేసి రహస్య ప్రాంతాలను అడ్డాలుగా మార్చుకుని అక్కడ ఇసుకను డంప్ చేస్తున్నారు.డంప్ చేసిన ఇసుకని రాత్రి,వేకువ జామున లోడ్ చేసుకుని వెళ్తున్నారు.సహజ సంపదని వాగు నుంచి ఇష్టానుసారంగా తరలిస్తూన్నారు.ఇకనైనా రెవెన్యూ శాఖ దృష్టి సారించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

---

## ఒకే రకమైన అక్రమ నిర్మాణములపై

# రెండు విధాల చర్యలు




ఒకరికి పూర్తిగా కూల్చివేత మరి ఒకరికి సీజ్ చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు

# రెండేళ్ల చదివే మీ భవిష్యత్తును నిర్ణయిస్తుంది

**తాండూరు ఆగస్టు 31 ప్రజా జ్యోతి :-** రెండేళ్ల కాలమే మీ బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. సోమవారం రోజు తాండూరు పట్టణంలోని తులసీ గార్డెన్స్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వెల్ కమ్ పార్టీ కార్యక్రమానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ జీవితంలో రెండేళ్ల ఇంటర్ చదువు మీ బంగారు భవిష్యత్తుకు మార్గం చూపుతోందన్నారు. కళాశాల అంటేనే ఒక్క రంగుల ప్రపంచం ఇక్కడ కులాలు,మతాలకు చోటు లేకుండా స్వచ్ఛమైన స్నేహం, ఆత్మీయతల మధ్య విద్యా సంవత్సరాలు కొనసాగుతాయని చెప్పారు. కళాశాల జీవితాన్ని కేవలం చదువుకే పరిమితం చేయకుండా మంచి ఆలోచనలతో చదువులో రాణిస్తూనే జీవిత గమ్యానికి దారులు వేయాలన్నారు.





# ఒంటరి మహిళలే టార్గెట్ బంగారు ఆభరణాలే లక్ష్యం!

# ప్రజావాణిలో 15 దరఖాస్తులు స్వీకరణ- సంబంధిత శాఖలకు సమస్యల పరిష్కార బాధ్యతలు



**ఉప్పల్,ఆగస్టు31,ప్రజాజ్యోతి:** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నేడు మొత్తం 15 దరఖాస్తులు స్వీకరించారు. ప్రజలు తమ ప్రాంతాల్లోని వివిధ పౌర సమస్యలు, మౌలిక సదుపాయాలకు సంబంధించిన అంశాలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల వారీగా నమోదు చేసి, వాటిని పరిశీలించి నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపట్టేందుకు

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి: సిపిఎం

**ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా**
**ప్రజావాణిలో వినతిపత్రం అందజేత**
**సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్ డిమాండ్**




**ఇబ్రహీంపట్నం ఆగస్టు 31 ప్రజా జ్యోతి:** ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్ డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ప్రజావాణిలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్ మాట్లాడుతూ... ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. 2007 సంవత్సరంలో ఆనాటి ప్రభుత్వం నాగన్ పల్లి, దండుమైలారం, కొంగరకలాన్ గ్రామంలో ఇంటి పట్టాలు పొందిన వారికి ఇంటి స్థలం చూపించాలన్నారు. రామోజీ ఫిలిం సిటీ ఆక్రమించిన ఇళ్ల స్థలాల భూములను వెంటనే పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దండుమైలారం, తులేకలాన్ గ్రామాల్లో ఉన్న గ్రామ కంఠ భూమిని సర్వే చేసి ఇళ్లస్థలాలకు కేటాయించాలన్నారు. పోల్కంపల్లి సర్వే నెంబర్ 278 లోని రైతులకు రైతు భరోసా ఇవ్వాలి. దండమైలారం హాఫీజ్ పురలో సాగు చేసుకుంటున్నా రైతులకు పట్టా పాస్ బుక్కులు ఇవ్వాలి. కప్పపహాడ్ గ్రామంలోని 98 ఎకరాల మిగులు భూమిని పేదలకు పంచాలి. పరిశ్రమల కోసం భూసేకరణలో భూములు కోల్పోయిన ఎలిమినేడు రైతులకు పూర్తిస్థాయి నష్టపరిహారం ఇవ్వాలి. నిషేధిత జాబితాలో ఉన్న ప్రభుత్వ భూములకు పట్టా పాస్ బుక్ లు ఇచ్చి రైతు భరోసా, రైతు బీమా ఇవ్వాలన్నారు. రేషన్ షాపులో బియ్యంతో పాటు కందిపప్పు, శనగపప్పు, పెసరపప్పు, మంచి నూనె, కోడిగుడ్లు, మిల్లెట్స్, చక్కెర, చింతపండు, పసుపు, కారంపొడి, ఉప్పు, కొబ్బరినూనె వంటి 14 రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఆసరా పెన్షన్లు వృద్ధులకు కూడా ఇవ్వాలన్నారు. ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా నుంచి అక్టోపాస్ వరకు రోడ్డు సమస్య పరిష్కరించాలి. స్కూల్స్, హాస్టల్స్ లో కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో దున్నపోతుపై వర్షం కురిసిన చందంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రజా సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య, జగన్, మండల కమిటీ సభ్యులు తులసిగారి నరసింహ, వెంకటేష్, ప్రభుదాస్, ఆమనగంటి నరసింహ, ఆనంద్, గూడేటి జంగయ్య, లింగస్వామి, రమేష్, శాఖా కార్యదర్శులు పంది యాదయ్య, కరుణాకర్ రెడ్డి, గూడేటి వెంకటేష్, విగ్నేష్, యాదగిరి, నాయకులు అశోక్, నిట్టు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# జోన్ కమిషనర్ రాధిక గుప్త (ఐఏఎస్)ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**రామంతపూర్ చిన్న చెరువు వాకింగ్ ట్రాక్ బాగు చేయాలని వినతిపత్రం**



**ఉప్పల్,ఆగస్టు31 ప్రజాజ్యోతి :** ఉప్పల్ నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనుల కోసం అవసరమైన నిధులను మంజూరు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జోన్ కమిషనర్ రాధిక గుప్త (ఐఏఎస్)ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లో పెండింగ్‌లో ఉన్న రోడ్లు,పారిశుద్ధ్యం, వీధి దీపాలు అలాగే రామంతాపూర్ డివిజన్, ఇందిరానగర్ చిన్న చెరువు వాకింగ్ ట్రాక్ చాల అధ్వనం గా ఉందని రెండువైపులా పిచ్చి మొక్కలు పెరిగి పాదచారులకు ఇబ్బంది కలుగుతుందని,తదితర మౌలిక వసతుల అభివృద్ధి పనులకు తగిన నిధులు కేటాయించి, పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటూ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతంచేయడానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంథం నాగేశ్వరరావు, నీమ్మూరి శ్రీకాంత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని పరిశీలించిన సైబరాబాద్ సీపీ డా ఎం రమేష్

**పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు ఆరోగ్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి: సీపీ**





**శేరిలింగంపల్లి,ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):** సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సైబరాబాద్‌లోని సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ సీటీసీ లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా.ఎం.రమేష్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ డా.ఎం. రమేష్ స్వయంగా కంటి పరీక్ష, బీపీ పరీక్ష చేయించుకుని,శిబిరంలో పోలీసు సిబ్బంది,వారి కుటుంబ సభ్యులు,ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. వైద్యులతో మాట్లాడి శిబిరంలో నిర్వహిస్తున్న వివిధ ఆరోగ్య పరీక్షలు, అందుబాటులో ఉన్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఎత్తు, బరువు, బి.ఎం.ఐ, ఈసీజీ, కంటి పరీక్షలు,దంత పరీక్షలు తదితర ప్రాథమిక ఆరోగ్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నారు. చిన్నారుల కంటి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ఐ స్క్రీనింగ్ నిర్వహించడంతో పాటు, అవసరమైన వారికి ఫిజియోథెరపీ సేవలు కూడా అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో నిరంతరం ఒత్తిడి, పని భారాన్ని ఎదుర్కొంటున్నందున వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని అన్నారు. ప్రతి పోలీసు ఉద్యోగి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పోలీసు సిబ్బంది ఆరోగ్య వివరాలను ఆరోగ్య భద్రత హెల్త్ ప్రొఫైల్‌లో నమోదు చేసి హెచ్ ఆర్ ఎం ఎస్ లో అప్‌లోడ్ చేయాలని సీపీ యూనిట్ వైద్యులకు సూచించారు. ఉద్యోగుల ఆరోగ్య వివరాలు డిజిటల్‌గా అందుబాటులో ఉండటం వల్ల భవిష్యత్తులో అవసరమైన సమయంలో వారి ఆరోగ్య చరిత్రను సులభంగా పరిశీలించడంతో పాటు, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. పోలీసు సిబ్బంది మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యులు ప్రజలు కూడా ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్య పరిస్థితిని ముందుగానే తెలుసుకోవాలని సీపీ సూచించారు. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 5 వరకు ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎస్ సి ఎస్ సి క్యాంపస్‌లో ఈ ఉచిత వైద్య శిబిరం కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ శ్రీమతి అన్నపూర్ణ, ఎస్ సిఎస్ సి సీఈవో నవీద్, హెడ్‌క్వార్టర్స్ అడిషనల్ డీసీపీ షమీర్తో పాటు సీటీసీ డాక్టర్లు సుకుమార్, సరిత ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది,వైద్య బృందం పాల్గొన్నారు.

# కాప్రా చెరువులో గణేష్ నిమజ్జనానికి ఏర్పాటు చేయాలన్న భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి

**మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ లో వినతిపత్రం**




**ఉప్పల్,ఆగస్టు31,ప్రజాజ్యోతి:** కాప్రా చెరువులో గణేశ విగ్రహ నిమజ్జనం కోసం తక్షణ ఏర్పాట్లు చేయాలని కోరుతూ,కాప్రా చెరువు వద్ద భారీ క్రేన్‌లు, కృత్రిమ నిమజ్జన చెరువులు, ఎత్తైన దీపాలు, ప్రథమ చికిత్స వైద్య శిబిరాలు వంటి పౌర లాజిస్టికల్ ఏర్పాట్లు చేయాలని, హైదరాబాద్ లోని మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎం ఎం సి) కమిషనర్ కు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ నియోజకవర్గం, కన్వీనర్ ఏనుగు రాజిరెడ్డి,ఉప్పల్ నియోజకవర్గం కో కన్వీనర్ పర్కిబండ సందీప్, కాప్రా డివిజన్ కన్వీనర్ రాజు వంశరాజ్ వంపుగూడ డివిజన్ కన్వీనర్ లింగారి హరీష్, డా!!ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ కన్వీనర్ సోమేష్ నాయుడు హౌసింగ్ బోర్డ్ డివిజన్ కన్వీనర్ విశాల్ రెడ్డి ఉత్సవ సమితి సభ్యులు కలిసి, మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ లో కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# హెచ్ఎంటీ నగర్ పెద్ద చెరువు వద్ద దెబ్బతిన్న మ్యాన్‌హోల్స్ కు తక్షణమే మరమ్మతులు చేపట్టాలి

**జోనల్ కమిషనర్ రాధిక గుప్తాతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,ఆగస్ట్31 ప్రజాజ్యోతి:** హెచ్ఎంటీ నగర్ పెద్ద చెరువు ఇందిరానగర్ వైపు చెరువు కట్ట పక్కన గతంలో నిర్మించిన ట్రంక్ లైన్‌కు సంబంధించిన మ్యాన్‌హోల్స్ మూతలు చెరువు సుందరీకరణ పనుల్లో భాగంగా భారీ వాహనాల రాకపోకల కారణంగా పలు ప్రాంతాల్లో దెబ్బతిన్నాయి. కొన్ని మ్యాన్‌హోల్స్ పూర్తిగా కూలిపోవడంతో ఇందిరానగర్ ప్రాంతంలోని డ్రైనేజీ నీరు రివర్స్ వచ్చే పరిస్థితి ఏర్పడుతోంది ఈ సమస్యను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు సాయి జెన్ శేఖర్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా దృష్టికి తీసుకెళ్లారు. దెబ్బతిన్న మ్యాన్‌హోల్స్‌ను తక్షణమే పరిశీలించి,వాటిలో పేరుకుపోయిన పూడికను తొలగించడం తో పాటు మ్యాన్‌హోల్ నిర్మాణాలను మరమ్మతు చేసి, ఇందిరానగర్ లో డ్రైనేజీ రివర్స్ సమస్యను పరిష్కరించాలని కోరారు. సమస్యపై స్పందించిన జోనల్ కమిషనర్ రాధిక గుప్తా జలమండలి ఈడీ పంకజ తో వెంటనే మాట్లాడిమ్యాన్‌హోల్స్ లో పేరుకుపోయిన పూడికను తొలగించే పనులతో పాటు అవసరమైన మరమ్మతులు తక్షణమే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు

# ఘనంగా జర్నలిస్టు మధు గౌడ్ కూతురు అద్వీక పుట్టినరోజు వేడుకలు





**హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్,చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**
**చిన్నారి అద్వీకను వెల్కమ్ చెప్తూ కళాకారుల ఆటపాటలు**
**పెద్ద ఎత్తున హాజరైన నేతలు, అధికారులు,జర్నలిస్టులు**

**కొత్తూరు ఆగస్టు 31 (ప్రజా జ్యోతి)** కొత్తూరు సీనియర్ జర్నలిస్ట్ జవ్వాజి మధుసూదన్ గౌడ్ కుమార్తె అద్వీక మొదటి పుట్టినరోజు వేడుకలను ఆదివారం ప్రిన్స్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్,చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ కాజా పాషా, మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ ఎంపీపీలు రవీందర్ యాదవ్,శివశంకర్ గౌడ్,మధుసూదన్ రెడ్డి,మాజీ జెడ్పిటిసిలు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు, ఎమ్మె శ్రీలత సత్యనారాయణ,మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ హాజరై చిన్నారి అద్వీకకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు చిన్నారి అద్వీక నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని దీవించారు. అలాగే ప్రయోజకురాలై మధుసూదన్ గౌడ్ దంపతులకు మంచి పేరు తేవాలని ఆశీర్వాదాలు అందించారు. అయ్యప్ప టెంపుల్ సమీపంలోని ప్రిన్స్ ఫంక్షన్ హాల్ లో పుట్టినరోజు వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారిని వెల్కమ్ చెప్తూ కళాకారులు చేసిన నృత్యాలు అతిథులను అలరింప చేశాయి. ఈ వేడుకలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, మేకగూడ పిఎస్సిఎస్ చైర్మన్ అంబటి ప్రభాకర్,సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ,సర్పంచులు గబ్రు చౌహాన్,దయానంద్ గుప్తా,ఎర్రోళ్ల జగన్,బోకుల శ్రీరాములు,గొల్లపల్లి అశోక్, నరసింహారెడ్డి,లలిత గోపాల్ నాయక్,గోవింద్ నాయక్, నాయకులు మొర్ర క్రాంతి రెడ్డి, ఇందూరి శ్రీనివాస్,వైస్ చైర్మన్ డోలి రవీందర్,యువ నాయకుడు నవీన్ చారి,కడల శ్రీశైలం,వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాలను వెంటనే ఇవ్వాలి

**సిపిఎం గండిపేట మండల కమిటీ నాయకులు**

**గండిపేట మండలం డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రం అందించిన సిపిఎం నాయకులు**



**రాజేంద్రనగర్, ఆగష్టు 31 (ప్రజా జ్యోతి)** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే మంజూరు చేయాలని సిపిఎం గండిపేట మండల కమిటీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
సిపిఎం పార్టీ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా గండిపేట తహసీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రియాంక కు గండిపేట మండలం సిపిఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కమిటీ నాయకులు మాట్లాడుతూ గండిపేట మండల పరిధిలో అనేకమంది పేద, నిరుపేద కుటుంబాలు సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేద కుటుంబాలను గుర్తించి ఇళు మంజూరు చేయాలని కోరారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇళ్లను, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టా సర్టిఫికెట్లను ఎలాంటి రాజకీయ జాప్యం లేకుండా వెంటనే అందజేయాలని అన్నారు. అర్హులైన పేదలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా న్యాయం చేయాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల రేషన్ సరుకులను అర్హులైన ప్రతి కుటుంబానికి క్రమం తప్పకుండా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన వృద్ధులందరికీ వృద్ధాప్య పింఛన్లను వెంటనే మంజూరు చేసి, గండిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం నిరంతరం పోరాడుతుందని, ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, మండల కమిటీ సభ్యులు మేకల అశోక్, మహిళా నాయకురాలు కవిత, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# కేశంపేట లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్ నగర్, ఆగష్టు 31(ప్రజాజ్యోతి):** అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) ఎంతో భరోసా కల్పిస్తోందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కేశంపేట మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు జవీ=ఖీ ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యవసర వైద్యం అవసరమైన కుటుంబాలకు జవీ=ఖీ ఆర్థికంగా అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు, రైతులు, మహిళలు, యువత, కార్మికులు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేస్తున్నారని అన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వం, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, అల్వాల్ గ్రామ సర్పంచ్ సురేష్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్



ఏల్లనమోని గిరి యాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్ రావుల పెంటయ్య, రమణ గౌడ్, ప్రకాష్ గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పిలుపుతో కుత్బుల్లాపూర్‌లో ఉద్యమ కార్యాచరణకు శ్రీకారం.

**"1000 రోజుల కాంగ్రెస్ పాలన... హామీలు శూన్యం, ప్రజల కష్టాలు అనంతం!"**

**హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్‌పై సమరశంఖం పూరించాలి : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్...**




కుత్బుల్లాపూర్ ఆగష్టు 31(ప్రజా జ్యోతి ) కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టేందుకు బీఆర్ఎస్ సమరశంఖం.. "హామీలు ఇచ్చారు. మరిచిపోయారు! ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌పై సమరభేరి"1000 రోజుల దగా పాలనపై ప్రజల్లోకి వెళ్లాలి : ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు "ఆరు గ్యారంటీలు ఎక్కడ? హామీల అమలు ఏది?" ప్రజాపాలన కాదు.... దొంగల పాలన : పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మా రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ఇచ్చిన హామీలను విస్మరించి, ప్రజా సమస్యలను పట్టించుకోకుండా వైఫల్య పాలన సాగిస్తోందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ఎండగట్టాలని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, దుండిగల్ సర్కిల్ గండిమైసమ్మలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్సీ శ్రీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై కుత్బుల్లాపూర్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ , పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై చేపట్టాల్సిన నిరసన కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు."1000 రోజులు... హామీలు మాత్రం గాలిలో!"ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. ఆరు గ్యారంటీల నుంచి రైతు భరోసా, రుణమాఫీ, ఉచిత విద్యుత్ వరకు. మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు.
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంతో పాటు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, ఎన్నికల హామీల అమలు పరిస్థితి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ ఇప్పటికే కార్యాచరణను ప్రకటించిందన్నారు. కేటీఆర్ పిలుపు మేరకు పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, అనుబంధ సంఘాల నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని పిలుపునిచ్చారు.
బీఆర్ఎస్ సమరశంఖారావం -- నిరసన కార్యాచరణ
సెప్టెంబర్ 1: తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై 'ఛార్జ్‌షీట్' విడుదల. సెప్టెంబర్ 2: నియోజకవర్గ కేంద్రాల్లో ఆరు గ్యారంటీల అమలు వైఫల్యంపై ధర్నాలు, ప్రజలకు 'బాకీ కార్డుల' పంపిణీ.
సెప్టెంబర్ 3: రైతు భరోసా, రుణమాఫీ, ఉచిత విద్యుత్ తదితర సమస్యలపై రైతులతో సమావేశాలు. సెప్టెంబర్ 4: మహిళలకు నెలకు ?2,500 ఆర్థిక సహాయం, కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం హామీల అమలులో వైఫల్యంపై మహిళలతో నిరసనలు. సెప్టెంబర్ 5: నిరుద్యోగులు, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్ తదితర అంశాలపై ధర్నాలు, ఆందోళనలు. సెప్టెంబర్ 7--10: ప్రజావాణి కేంద్రాల్లో వినతిపత్రాల సమర్పణ, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకు మద్దతుగా ఆందోళన కార్యక్రమాలు."ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యం... కాంగ్రెస్ వైఫల్యాలపై సమరమే ధ్యేయం!"ఈ విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పచ్చదనమే.. భావితరాలకు భరోసా!

**మొక్కలు నాటి.. వాటిని కాపాడాలి**

**చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి**

**పామేన వార్డులో ప్రభుత్వ, సంస్కృతి స్కూళ్లలో మొక్కలు నాటిన చైర్మన్, కౌన్సిలర్లు**

**చేవెళ్ల ఆగష్టు 31(ప్రజా జ్యోతి):** అపర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. పచ్చదనం పెరిగితేనే ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని చెప్పారు. వన మహోత్సవంలో భాగంగా పామేన వార్డులోని ప్రభుత్వ పాఠశాల, సంస్కృతి పాఠశాలలో స్థానిక కౌన్సిలర్ ధవళ్గారి గోపాల్ రెడ్డి తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పచ్చదనం పెంపొందించడంతో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని



భవిష్యత్ తరాలకు అందించవచ్చని తెలిపారు. మొక్కలు నాటడంతో బాధ్యత పూర్తి కాదని, వాటిని క్రమం తప్పకుండా సంరక్షించి చెట్లుగా పెంచాలని సూచించారు. పాఠశాలల ఆవరణల్లో నాటిన మొక్కలను విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు బండారి శైలజ ఆగిరెడ్డి, మంగలి కళ్యాణి యాదగిరి, అత్తెల్లి మనీషా అనంత్‌రెడ్డి, కాంగ్రెస్ మండల కార్యదర్శి ఎర్ర గోపాల్ యాదవ్, ప్రిన్సిపాల్ రెహానా, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గౌండ్ల యాదయ్య, బ్యాగరీ విజయ్, ప్రజాప్రతినిధులు, పాఠశాలల, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భూ ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన కసిరెడ్డి భాస్కర్ రెడ్డి**





**శేరిలింగంపల్లి,ఆగష్టు 31 (ప్రజాజ్యోతి):** సర్వే నెంబర్ 151, దీప్తిశ్రీనగర్, హఫీజ్ పేట్, సర్కారీ శిఖం భూమిలో నిర్మించిన శ్రీరామా కన్స్ట్రక్షన్స్, రిజిస్ట్రేషన్ చేసిన దీప్తిశ్రీనగర్ సొసైటీ పై క్రిమినల్ ఫిర్యాదు చేయడానికి నిర్ణయించిన శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్ కం తహసీల్దార్ మహిపాల్ రెడ్డి. రేగులకుంట సర్కారీ శిఖంలో నిర్మించిన నిర్మాణాన్ని స్వాధీనం చేసుకున్న బ్యానర్ ను తొలగించిన విషయాన్ని జనం కోసం తహసీల్దార్ దృష్టికి తేగా ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ... తిరిగి బోర్డుతో పాటు క్రిమినల్ చర్యలు బైనెంబర్లతో నిర్మించిన శ్రీరామా కన్స్ట్రక్షన్స్, ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేసిన దీప్తశ్రీనగర్ సొసైటీ పైనా క్రిమినల్ చర్యలకు పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నామని తెలియజేశారు. కఠిన చర్యలు అవసరం -జనం కోసం...రెవెన్యూ చట్టం, భూఆక్రమణ చట్టం 1905 ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి దర్యాప్తుకు ఆదేశించాలని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి డిమాండ్ చేశారు. కబ్జాదారులపట్ల తహసీల్దార్ మెతకవైఖరి అవలంబిస్తున్నారని ఆయన ఆరోపించారు. తహసీల్దార్ పై అతి త్వరలో కలెక్టర్, రెవెన్యూ మినిస్టర్, అవసరమైతే ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

# ప్రజా సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 31(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ సోమవారం షాపూర్ నగర్‌లోని తన నివాసంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను కలుసుకుని వారి సమస్యలు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా పలు కాలనీలకు చెందిన ప్రజలు తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు వివరించిన కొన్ని సమస్యలపై సంబంధిత అధికారులతో ఆయన ఫోన్‌లో మాట్లాడి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. మరికొన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా రోడ్డమేస్త్రి నగర్ డివిజన్‌కు చెందిన పలువురు మహిళలు రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని కూన శ్రీశైలం గౌడ్ కలిసి రాఖీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మహిళలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. తనపై చూపుతున్న ప్రేమ, అభిమానం ఇలాగే ఎల్లప్పుడూ కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో పలు కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# బాచుపల్లి ఎల్లమ్మ దేవాలయం వద్ద నూతన సీసీ రోడ్డు పనులకు శ్రీకారం



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 31(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ దేవాలయం వద్ద నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని తెలిపారు. దేవాలయానికి వచ్చే భక్తులు, స్థానిక ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు లేకుండా నూతన సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల అవసరాలను గుర్తించి, స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభం కావడంతో బాచుపల్లి గ్రామ పెద్దలు, కాలనీ సభ్యులు మరియు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కొలన్ హన్మంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గడ్డం సాయికిరణ్ ఆధ్వర్యం లో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ను కలిసిన రామిరెడ్డి నగర్ వాసులు

**ఉప్పల్,ఆగస్టు31, ప్రజాజ్యోతి:** ప్రజా సమస్యలపై సానుకూల స్పందన ?రామిరెడ్డి నగర్‌లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రోడ్డు,డ్రైనేజి,మురుగునీటి సమస్యల పరిష్కారానికై బిజెపి నాయకుడు గడ్డం సాయికిరణ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. సోమవారం స్థానిక రామిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధుల తో కలిసి ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ?ఈ సందర్భంగా గడ్డం సాయికిరణ్ స్థానికులు నిత్యం ఎదుర్కొంటున్న ప్రతి సమస్య ను ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తూ కూలంకషంగా, వివరంగా చర్చించారు.?గడ్డం సాయికిరణ్ డిప్యూటీ కమిషనర్ తో చర్చించిన ప్రధాన అంశాలు:?స్ట్రీట్ నంబర్ 3 అస్తవ్యస్తం: అంబర్‌పేట్ నుంచి రామాంతపూర్, రామిరెడ్డి నగర్‌ను కలిపే కీలకమైన కనెక్టివిటీ రోడ్డు (స్ట్రీట్ నంబర్ 3) తీవ్రంగా దెబ్బతిని ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరించారు. ఎస్ టి పి ఒ నాలా దుర్వాసన తీవ్ర సమస్య: స్థానిక ఎస్టీపీ (ఎస్ టి పి- సేవజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ) నుంచి వస్తున్న విపరీతమైన



దుర్వాసన, అలాగే ఓపెన్ నాలా వల్ల పరిసర ప్రాంతాల్లో తీవ్రమైన దుర్వాసన వస్తూ ప్రజలు ఆరోగ్య సమస్యలకుగురవుతున్నారని డిప్యూటీ కమిషనర్ దృష్టికి తెచ్చారు.?డ్రైనేజీ ఒ రోడ్డు సమస్యలు: స్ట్రీట్ నంబర్లు 4,5,7,8 లలో రోడ్లు మంజూరైనప్పటికీ (శాంక్షనడ్) ఇప్పటివరకు పనులు ప్రారంభించక పోవడం, ఓపెన్ నాలా పెండింగ్‌లో ఉన్న సివరేజ్/డ్రైనేజ్ లైన్ల వల్ల కాలనీవాసులు పడుతున్న యాతనను అధికారులకు స్పష్టంగా తెలియజేశారు.? సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చిన డిప్యూటీ కమిషనర్:గడ్డం సాయికిరణ్ వివరించిన తీరుపై ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ సానుకూలంగా స్పందించారు.

?సంబంధిత ఈఈ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్) తో మాట్లాడి, అత్యంత కీలకమైన స్ట్రీట్ నంబర్ 3 రోడ్డు పనులను ఈ వారంలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.?అలాగే వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ (జియం) తో కూడా కమ్యూనికేట్ చేసుకుని, శాఖల మధ్య సమన్వయంతో ఎస్టీపీ దుర్వాసన సమస్య, ఓపెన్ నాలా,పెండింగ్ డ్రైనేజీ లైన్లు మిగతా రోడ్డు పనులన్నింటినీ త్వరితగతిన పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు.?కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు:ఈ కార్యక్రమం లో బిజెపి నాయకుడు గడ్డం సాయికిరణ్ తో పాటు కాలనీ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, దేవాలయ అధ్యక్షులు నాగరాజు బత్తిన నాగరాజు, ఎలక్షన్ కమిటీ మెంబర్ అశోక్, వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కొక్కాల సత్యనారాయణ కురుమ కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్.. వ్యక్తికి జరిమానా

**రూ.6 వేల జరిమానా, ట్రాఫిక్ డ్యూటీ విధింపు**

**వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి**

**సిఐ నందీశ్వర్ రెడ్డి**

**యాచారం, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):** మద్యం సేవించి వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వారిపై న్యాయస్థానాలు కఠినంగా వ్యవహరిస్తున్నాయి. గత నెల 28న యాచారంలో పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ లో వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు సిఐ నందీశ్వర్ రెడ్డి చెప్పారు. ఇబ్రహీంపట్నం మండలంలోని ఖానాపూర్ కు చెందిన సుందర్ రావు (47) మద్యం సేవించి వాహనం నడుపుతుండడంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఇబ్రహీంపట్నం కోర్టులో హాజరు పరిచారు. సోమవారం స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ సుజాత మోటార్ వెహికల్ చట్టం 185 (ఏ) సెక్షన్ ప్రకారం సదరు వ్యక్తికి ఒకరోజు ట్రాఫిక్ డ్యూటీ తో పాటు రూ. 6000 జరిమానా విధించినట్లు చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడపడంతో ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని తద్వారా కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయి రోడ్డున పడుతాయన్నారు. క్షణకాల వ్యవధిలోనే ప్రమాదాలకు లోనై కుటుంబాలకు తీరని శోకం మిగిల్చుతారని చెప్పారు. మరోవైపు డ్రంక్ అండ్ డ్రైవ్ తో రోడ్డుపై వెళ్లే ఇతరులకు ఆటంకం కలిగిస్తుందన్నారు. రోడ్డు నిబంధనలు పాటించడం వల్లే

భద్రత మరింత సురక్షితమన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# ముఖ్యమంత్రి చేతుల మీదుగా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ లోగో ఆవిష్కరణ

**ఉప్పల్,ఆగస్టు31,ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ అధికారిక లోగోను అంబర్‌పేట్ స్టేడియంలో ఆవిష్కరించారు. నూతనంగా ఏర్పాటైన మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్‌కు ఈ లోగో ప్రత్యేక గుర్తింపుగా, ఆకర్షణీయమైన ప్రతీకగా నిలవనుంది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పట్టణ పరిపాలనా పునర్వ్యవస్థీకరణలో భాగంగా 654 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయబడింది. మల్కాజిగిరి,ఉప్పల్,ఎల్‌బీ నగర్ అనే 3 జోన్లు,14 సర్కిళ్లు,74 వార్డులతో విస్తరించి ఉన్న ఈ కార్పొరేషన్ నగర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించనుంది.2026 ఫిబ్రవరి లో టి. వినయ్ కృష్ణా రెడ్డి, ఐఏఎస్‌ను కమిషనర్ గా నియమిస్తూ నూతన మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిపాలనా వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రజలకు మెరుగైన పౌర సేవలు,ఆధునిక మౌలిక వసతులు, సమర్థవంతమైన పట్టణ పరిపాలన అందించడ మే లక్ష్యంగా కార్పొరేషన్ ముందుకు సాగుతోంది. మల్కాజిగిరి,ఉప్పల్,ఎల్‌బీ నగర్ జోన్ల పరిధిలోని 14 సర్కిళ్లు, 74 వార్డుల్లో పారిశుధ్యం, రహదారులు, డ్రైనేజీ, పచ్చదనం, పట్టణ ప్రణాళిక, మౌలిక వసతుల అభివృద్ధి తదితర అంశాలపై సమగ్రంగా దృష్టి సారిస్తున్నారు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ లోగో కార్పొరేషన్ యొక్క ప్రత్యేకత, పట్టణ అభివృద్ధి, ప్రజా సేవలు మరియు భవిష్యత్ దిశను ప్రతిబింబించే లా రూపొందించబడింది. నూతన కార్పొరేషన్‌కు ప్రత్యేకమైన గుర్తింపును తీసుకురావడంతో పాటు, ఎం ఎం సి అధికారిక ప్రతీకగా ఈ లోగో నిలవనుంది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అంబర్‌పేట్ స్టేడియంలో లోగో ఆవిష్కరణ జరగడం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిపాలనా చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచిందని అధికారులు తెలిపారు.ప్రజల భాగస్వామ్యం తో,అధికారుల సమన్వయంతో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్‌ను ఆధునిక, పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన మెరుగైన మౌలిక వసతులు కలిగిన కార్పొరేషన్ గా అభివృద్ధి చేసేందుకు కృషి చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

MMC MALKAJGIRI MUNICIPAL CORPORATION

# 1000 రోజుల కాంగ్రెస్ విఫల పాలనపై బీఆర్ఎస్ నిరసన కార్యక్రమాలు

**కార్యకర్తలతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమన్వయ సమావేశం**

**ఉప్పల్,ఆగస్ట31,ప్రజాజ్యోతి** డా. ఏఎస్ రావు నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరసన కార్యక్రమాల సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 1000 రోజుల విఫల పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ హామీల అమలు తీరుపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు.రాబోయే రోజుల్లో నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ లు డి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాఘువేంద్ర కాలనీలో మురుగు నీటి సమస్యల పరిశీలన



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 31(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో మురుగు నీరు మరియు వర్షపు నీటి నిల్వ సమస్యలపై కాలనీ వాసులతో కలిసి పర్యటించి, సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బి.వి. నారాయణ, బి. సతీష్, ఎం. శ్రీనివాస్, సతీష్ చక్రవర్తి, సోలార్ శ్రీనివాస్, కే. ఉపేంద్ర, ఆర్. చంద్రమౌళి, సాయిలు, మల్లేష్ గౌడ్, రాములు గౌడ్, మహీందర్ రెడ్డి, రామానుజం, బాలరాజు, రంగారావు, బప్పన్న, కొమరయ్య, నిఖిల్, చందు, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ రాఘువేంద్ర స్వామి 355వ ఆరాధన ఉత్సవాలు



**ఉప్పల్,ఆగస్టు31,ప్రజాజ్యోతి:** రామంతాపూర్ డివిజన్, గణేష్ నగర్ లో గల రాఘవేంద్ర స్వామి దేవాలయంలో శ్రీశ్రీశ్రీ రాఘవేంద్ర స్వామి 355వ ఆరాధన ఉత్సవాల సందర్భం గా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆగిరెడ్డి,తౌఫిక్, ఆకారపు అరుణ్,రఫిక్,వలపుశ్రీకాంత్ యాదవ్,గరిక సుధాకర్, రాఘవేంద్రస్వామి మఠం మేనేజర్ ఎం.ఎన్. రమేష్ ఆచారి,విచారణకర్త బండి వినయ్,ఎం.రమేష్,గురురాజా విజయ్,విట్టల్, శ్రీనివాస్ దేశాయ్,అనుమేష్ కులకర్ణి కేశవ్,బార్తెస్,మార్త ఉపేందర్ రెడ్డి,నామ్ రాజి రెడ్డి, సంధ్య, బుల్లెట్ అశోక్,గడం నరసింహ, ముత్యాల జంగయ్య, బాబురావు, కిషోర్, సంపత్, భాస్కర్, జంగయ్య, అరుణ్ సాయి, రామరాజ్, చింటూ, సలీమ్,మెంగా శోభా,అంబికా చిన్న జంగయ్య,నగేష్,బెజ్జం శోభ కేబుల్ అశోక్ శంకర్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో బారులు తీరిన అర్జీదారులు!

**సోమవారం ప్రజావాణికి 70 ఫిర్యాదులు**

**ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు**

**జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి**



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 31 ప్రజా జ్యోతి:** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 70 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు అందించేందుకు, ప్రజావాణిలో ప్రజలు బారులు తీరారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిరంతరం సమీక్షిస్తూ నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు 47, ఇతర శాఖలకు 23, మొత్తం 70 దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారద, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోసాలపై బీఆర్ఎస్ పోరుబాట

## రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి

## రేపటి నుండి వారంరోజులు నిరసన కార్యక్రమాలు



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 31 ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించేందుకు బీఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న "కాంగ్రెస్ 420 మోసాలపై పోరుబాట" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. శేరిగూడలో సోమవారం జరిగిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి వెయ్యి రోజులు గడుస్తున్నా అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని చెప్పారు. ఎన్నికలకు ముందు ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిన కాంగ్రెస్ పార్టీ నమ్మిన ప్రజలను నిట్టనిలువుగా దగా చేసిందని ఆయన మండిపడ్డారు. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, మహిళలకు నెలకు 2500, వృద్దులు, వితంతువులకు నెలకు నాలుగు వేలు, వికలాంగులకు నెలకు ఆరువేలు, ఎకరాకు 15వేల రైతుబంధు, విద్యార్థినులకు స్కూటీలు, కళ్యాణలక్ష్మితోపాటు తులం బంగారం, కౌలు రైతులకు పన్నెండు వేలు, ఐదు లక్షల విద్యా భరోసా కార్డు తదితర కాంగ్రెస్ 420 హామీలు ఒక్కటి కూడా అమలు కాలేదని ఆయన విమర్శించారు. యవత, విద్యార్థులు, రైతులు, మహిళలు, ఉద్యోగులు, ఆర్టీసీ ఉద్యోగులు సబ్బండవర్గాలను కాంగ్రెస్ మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, స్థానిక ఎమ్మెల్యే అరాచకాలు, ఎన్నికల హామీల అమలులో జరుగుతున్న మోసం, ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను ప్రజానీకానికి చేరవేసేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని బీఆర్ఎస్ చేపట్టిన పోరుబాటను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి, జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు జక్క రాంరెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్ టేకుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపిపి కృపేష్, ఏర్పుల చంద్రయ్య, బూడిద రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొత్త కిషన్ గౌడ్, చిలుకల బుగ్గరాములు, మున్సిపల్ అధ్యక్షులు అల్వాల వెంకట్ రెడ్డి, కొప్పు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఓబీసీ మోర్చా మేడ్చల్ జిల్లా సెక్రెటరీగా రాంపల్లి యాదగిరి గౌడ్

## పీర్జాదిగూడలో ప్రజా సమస్యలపై నిరంతర పోరాటమే గుర్తింపుగా ఎదిగిన నాయకుడు

## సామాన్య కార్యకర్త నుంచి జిల్లా స్థాయి బాధ్యతల వరకు రాంపల్లి యాదగిరి గౌడ్ ప్రయాణం...

**మేడ్చల్ జిల్లా, ఆగస్టు 31 (ప్రజా జ్యోతి):** సామాన్య కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి.. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ.. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ.. క్రమంగా ప్రాంతీయ నాయకుడిగా ఎదిగిన రాంపల్లి యాదగిరి గౌడ్‌కు బీజేపీ మరో కీలక బాధ్యత అప్పగించింది. భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా మేడ్చల్ జిల్లా సెక్రెటరీగా రాంపల్లి యాదగిరి గౌడ్ నియమితులయ్యారు. ఈ నియామకం ఆయన రాజకీయ ప్రస్థానంలో మరో కీలక మలుపుగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. పీర్జాదిగూడ ప్రాంతంలో పార్టీ కార్యకర్తగా ప్రారంభమైన ఆయన ప్రయాణం.. నాయకుడిగా, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించే స్థాయికి చేరింది. పదవులు ఉన్నా లేకపోయినా ప్రజల్లో ఉండటం, ప్రజా సమస్యలను తెలుసుకోవడం, వాటి పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ఆయన రాజకీయ శైలిలో ప్రధానంగా కనిపిస్తుందని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి.

**పదవి కోసం కాదు.. ప్రజల్లో ఉండే నాయకుడిగా..**

రాంపల్లి యాదగిరి గౌడ్ రాజకీయ ప్రస్థానాన్ని పరిశీలిస్తే.. ఆయన ఎదుగుదల ఒక్కసారిగా వచ్చినది కాదనే విషయం స్పష్టమవుతుంది. పార్టీ కార్యక్రమాల్లో క్రమం తప్పకుండా పాల్గొంటూ, కార్యకర్తలతో కలిసి పనిచేస్తూ, స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండటం ద్వారా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.

పీర్జాదిగూడ ప్రాంతంలో వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, సమస్య పరిష్కారం అయ్యే వరకు వాటిపై ఫాలోఅప్ చేయడం ఆయన పని తీరులో ఒక భాగంగా మారింది. రోడ్లు, పారిశుద్ధ్యం, మౌలిక వసతులు, ప్రజలకు సంబంధించిన స్థానిక సమస్యలపై స్పందిస్తూ ప్రజల మధ్య ఉండే నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారు. రాజకీయంగా భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ ప్రజా సమస్యల విషయంలో అందరితో కలిసి పనిచేసే విధానం ఆయనకు మరింత పరిచయాన్ని తీసుకువచ్చిందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

**పీర్జాదిగూడ నుంచి జిల్లా స్థాయికి**

ఒక ప్రాంతానికి పరిమితమైన కార్యకర్తగా ప్రారంభమైన రాజకీయ ప్రయాణం.. ఇప్పుడు మేడ్చల్ జిల్లా స్థాయి బాధ్యత వరకు చేరింది. ఈ పరిణామం వెనుక పార్టీ పట్ల ఆయన చూపిన విధేయతతో పాటు, క్షేత్రస్థాయిలో పనిచేసిన అనుభవం కూడా కీలకంగా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మున్సిపల్ కార్పొరేషన్ స్థాయిలో బాధ్యతలు నిర్వహించిన అనుభవం ఇప్పుడు జిల్లా స్థాయిలో పార్టీ కార్యక్రమాలకు ఉపయోగపడే అవకాశం ఉంది. ముఖ్యంగా ఓబీసీ మోర్చా బాధ్యతలు రావడంతో వెనుకబడిన వర్గాల సమస్యలు, వారి రాజకీయ ప్రాతినిధ్యం, సంక్షేమ అంశాలను పార్టీ వేదికగా మరింత బలంగా ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఆయనపై పడింది.

**ఓబీసీ మోర్చా బాధ్యతతో పెరిగిన బాధ్యత**

మేడ్చల్ జిల్లాలో ఓబీసీ వర్గాలను పార్టీతో మరింత అనుసంధానం చేయడం, క్షేత్రస్థాయిలో ఓబీసీ కార్యకర్తలను సమన్వయం చేయడం, వారి సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడం వంటి అంశాల్లో కొత్తగా నియమితులైన జిల్లా సెక్రెటరీగా రాంపల్లి యాదగిరి గౌడ్‌కు కీలక బాధ్యతలు ఉండనున్నాయి. ఇప్పటివరకు స్థానిక స్థాయిలో ప్రజలతో ఉన్న అనుబంధాన్ని జిల్లా స్థాయికి విస్తరించాల్సిన అవసరం కూడా ఆయన ముందుంది. పార్టీ బలోపేతంతో పాటు ఓబీసీ మోర్చాను గ్రామ, మండల, మున్సిపల్ స్థాయిల్లో మరింత క్రియాశీలం చేయడం ఆయనకు ప్రధాన సవాలుగా మారనుంది.

**"నాపై నమ్మకం ఉంచిన నాయకత్వానికి కృతజ్ఞతలు"**



కొత్త బాధ్యతలు దక్కిన సందర్భంగా రాంపల్లి యాదగిరి గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, మాజీ జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, ముఖ్యంగా ఓబీసీ మోర్చా మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు వై. మహేందర్ యాదవ్‌తో పాటు సుజాత నాయుడు, సుగుణ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ గోనె శ్రీనివాస్, లక్ష్మి, అమర్ మోహన్ రెడ్డి మరియు బీజేపీ నాయకులు, కార్యకర్తలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ.. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తానని, ఓబీసీ వర్గాల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. రాంపల్లి యాదగిరి గౌడ్‌కు జిల్లా స్థాయి బాధ్యతలు దక్కడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుచరులు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజలు పాదయాత్ర బాట పట్టడం సిగ్గుచేటు

సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ

పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య

బిటి రోడ్డు వేయాలని ఎంపీడీవో ఆఫీసుకు పాదయాత్ర

ప్రజావాణిలో ధర్నా నిరసన వ్యక్తం చేసిన సిపిఎం శ్రేణులు

ఎంపీడీవోకు వినతి అందజేసిన నాయకులు ప్రజలు పరిష్కరించకుంటే మరోమారు ముట్టడి తప్పదు

**యాచారం, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):** గ్రామాల్లో మెరుగైన వసతుల కల్పన లేకపోవడంతో వసతుల కోసం ప్రజలు పాదయాత్ర బాట పట్టడం ప్రభుత్వానికి సిగ్గుచేటు అని సిపిఎం నాయకులు విమర్శించారు. ధర్మన్నగూడ నుంచి పెద్దతుండ్ల వరకు బీటీ రోడ్డు వేయాలని కోరుతూ ధర్మన్నగూడ నుంచి యాచారం ఎంపీడీవో ఆఫీస్ వరకు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు ప్రజలు పాదయాత్ర చేసి ధర్నాతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ప్రజావాణిలో ఎంపీడీవో రాధా రాణికి వినతి అందజేశారు. అనంతరం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య మాట్లాడారు. ధర్మన్నగూడ నుంచి పెద్దతుండ్ల వరకు కంకర తేలిన రోడ్డుతో బీటీ రోడ్డు లేక ప్రయాణికులు నిత్యం అవస్థకు లోనవుతున్నారని చెప్పారు. వెంటనే నిధులు కేటాయించి సత్వరమే బీటీ రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. సింగారం నంది వనపర్తి కురుమిద్ద తాడిపర్తిలో ఏళ్లుగా కౌలు రైతులు భూములు సేద్యం చేసుకొని జీవిస్తున్నారని దాదాపు 1400 ఎకరాల దేవాదాయ భూములకు కౌలు రైతుల పేరున పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫార్మాసిటీ నిషేధిత జాబితాలో ఉన్న రైతుల పేర్లు ఆన్లైన్లో నమోదు చేసి రైతులకు అన్ని హక్కులు కల్పించాలన్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా కృష్ణ వాటర్ సరఫరా చేపట్టాలన్నారు. మంతన్ గౌరెల్లిలో స్మశాన వాటిక భూమిని సర్పంచ్ కబ్జా చేసుకున్నారని సర్వే చేసి హద్దురాళ్లతో భూమిని కాపాడాలన్నారు. సమస్యల్ని పరిష్కరించకపోతే ప్రజల్ని చైతన్యం చేసిన మరో మారు ఎంపీడీవో తహసిల్దార్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ధర్నాలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ చందు నాయక్, ఆలంపల్లి జంగయ్య, మండల కమిటీ సభ్యులు వెంకటయ్య, బాలరాజ్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీమన్నారాయణ, మాజీ సర్పంచ్ భాషయ్య తదితరులు ఉన్నారు.



# ఉప్పల్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్యాలయం లో 'సహచరి సురక్ష' కార్యక్రమం



**ఉప్పల్,ఆగస్టు31,ప్రజాజ్యోతి :** మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి ఆదేశాల మేరకు ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం లో 'సహచరి సురక్ష' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా సీఐ వై. రామలింగారెడ్డి హాజరై పొదుపు సంఘాల మహిళలకు మహిళల భద్రత, రక్షణ, చట్టపరమైన హక్కులు, పోలీసుల సహాయంపై అవగాహన కల్పించారు. మహిళలు తమకు ఎదురయ్యే సమస్యలను ధైర్యం గా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను సంప్రదించి తక్షణ సహాయం పొందాలని సీఐ సూచించారు. మహిళల భద్రతకు పోలీస్ శాఖ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మాధక ద్రవ్యాల నియంత్రణకు సహకరించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తమ పిల్లలను డ్రగ్స్ దూరంగా ఉంచాలని, చిన్న తనం నుంచే వారిని ఒక కంట కనిపెట్టాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. అపరిచితుల నుంచి పోన్ కాల్ స్వీకరించ వద్దని, డిజిటల్ అరెస్టులు పేరుతో బెదిరింపులకు పాల్పడుతున్నారని , అటువంటి వారి గురించి తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. మహిళలు నిర్భయంగా పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు. మీ ప్రాంతాల్లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన పలు సంఘటనలు వివరించారు. ఈ కార్యక్రమం లో పొదుపు సంఘాల మహిళలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మలబార్‌లో 'నైరా' కలెక్షన్ ఆవిష్కరించిన నటి శ్రీనిధి శెట్టి



**హైదరాబాద్, ఆగస్ట్ 31 (ప్రజా జ్యోతి) :** మలబార్ గోల్డ్, డైమండ్స్ సహజ రత్నాలతో రూపొందించిన నూతన ఆభరణాల కలెక్షన్ 'నైరా'ను హైదరాబాద్‌లో నటి, మోడల్ శ్రీనిధి శెట్టి చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పీ.అహమ్మద్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకలో జరుగుతున్న జెమ్‌స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్లో భాగంగా ఈ కలెక్షన్‌ను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 14 వరకు రత్నాభరణాలు, అన్‌కట్ జ్యువెలరీపై తయారీ ఛార్జీల్లో 25 శాతం వరకు తగ్గింపు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సాంప్రదాయ చిల్లై, పచ్చి కళతో స్ఫూర్తి పొందిన 'నైరా'లో బంగారం, సహజ రత్నాలను ఆధునిక డిజైన్లతో మేళవించినట్లు తెలిపారు. సహజ రత్నాలకు ఆధునిక డిజైన్, కళాత్మకతను జోడించడమే 'నైరా' లక్ష్యమని అన్నారు.

# రాఘవేంద్ర స్వామి ఆలయంలో ఆరాధన ఉత్సవం

ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ దంపతులు



**ఉప్పల్,ఆగస్టు31,ప్రజాజ్యోతి:** రామంతపూర్ లో ఉన్న శ్రీ రాఘవేంద్ర స్వామి దేవాలయం ఆరాధన ఉత్సవం, రథోత్సవంలో పాల్గొన్న ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బిజెపి నాయకులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ శైలజ నూతులపాటి దంపతులు,శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి భజన, కోలాటంలోపాల్గొనడం జరిగింది

# 31 మద్యం బాటిల్లో పట్టివేత: సీఐ ప్రవీణ్ కుమార్

**శేరిలింగంపల్లి, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డిటిఎఫ్ సిఐ ప్రవీణ్ కుమార్, శేరిలింగంపల్లి స్టేషన్ సిబ్బంది కలిసి సోమవారం ముత్తంగి టోల్ ప్లాజా వద్ద నిర్వహించిన వాహనాల తనిఖీలో 31 మద్యం బాటిళ్లు పట్టుబడినట్లు సిఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈమద్యం బాటిలను పటాన్చెరువు ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సీఐ తెలిపారు. 31 మద్యం బాటిల్లు పట్టుకున్న డిటిఎఫ్ టీం ని సైబరాబాద్ డిప్యూటీ కమిషనర్ హరి కిషన్ అభినందించారు.



# ప్రజావాణిలో 15 దరఖాస్తులు స్వీకరణ- సంబంధిత శాఖలకు సమస్యల పరిష్కార బాధ్యతలు



**ఉప్పల్,ఆగస్టు31,ప్రజాజ్యోతి:** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నేడు మొత్తం 15 దరఖాస్తులు స్వీకరించారు. ప్రజలు తమ ప్రాంతాల్లోని వివిధ పౌర సమస్యలు, మౌలిక సదుపాయాలకు సంబంధించిన అంశాలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల వారీగా నమోదు చేసి, వాటిని పరిశీలించి నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపట్టేందుకు ఆయా విభాగాల కు పంపించారు.

శాఖల వారీగా దరఖాస్తుల వివరాలు:
ఇంజినీరింగ్ విభాగం: 3
టౌన్ ప్లానింగ్ విభాగం: 9
హార్టికల్చర్ (ఖదీణ) విభాగం: 2
ఖీ.ూ. విభాగం: 1
మొత్తం: 15 దరఖాస్తులు

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారాని కి సంబంధిత విభాగాలు సమన్వయంతో పనిచేయాలని మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సూచించారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తును బాధ్యతగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు.ప్రజలకు అందుబాటులో ఉండే పాలన, వేగవంతమైన స్పందన, పారదర్శకమైన సేవలే లక్ష్యంగా మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ నిరంతరం పనిచేస్తోంది.

# యూత్ కాంగ్రెస్ దౌర్జన్యం సాగదు: బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కీర్తి రెడ్డి

**శేరిలింగంపల్లి, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):** సోమవారం యూత్ కాంగ్రెస్ నేతల బీజేపీ రాష్ట్ర కార్యాలయ ముట్టడి యత్నాన్ని తీవ్రంగా ఖండించిన బీజేపీ స్టేట్ ఎగ్జికుటీవ్ మెంబర్ కీర్తిరెడ్డి రేవంత్ రెడ్డి సర్కారు రాష్ట్రంలో రౌడీ రాజకీయాలు చేస్తోంది.ఇలాంటి దౌర్జాన్యాలను సహించేది లేదు.రాష్ట్రంలో బీజేపీ పార్టీకి వస్తున్న ప్రజాదరణ చూసి కాంగ్రెస్ ఓర్వలేకపోతోంది అందుకే ఇలాంటి దాడులకు దిగుతోంది అని తెలిపారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై ఇవాళ జరిగిన దాడిని తీవ్రంగా పరిగణిస్తున్నాం అని అన్నారు. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలు ఎవరైనా తెలపొచ్చు కానీ.. హద్దు మీరి ప్రవర్తిస్తే.. తగిన మూల్యం చెల్లించక తప్పదు,వ్యూహాత్మకంగా రేవంత్ రెడ్డి రౌడీలను గుండాలను అడ్డుపెట్టుకుని రాష్ట్రంలో పాలన కొనసాగిస్తున్నారు.రాష్ట్ర రాజకీయాల్లో ఇలాంటి దాడులు మునుపెన్నడూ జరగలేదు ఇలాంటి దాడులకు ప్రజాస్వామ్య విరుద్ధమైనవి.

**ఖబర్దార్ కాంగ్రెస్ నాయకుల్లారా..?**

మీ ముఖ్యమంత్రి రాష్ట్ర పొలిమేరలు దాటనివ్వమని ఓ కేంద్ర మంత్రిని అనవచ్చు..
ప్రధాని మోదీని ఇష్టమొచ్చినట్లు తిట్టొచ్చా..?
ఇవాళ నిరసనలు చేస్తున్న కాంగ్రెస్ నేతలు ఓ సారి ఆత్మవిమర్శ చేసుకోవాలి.ఖబర్దార్ కాంగ్రెస్ నాయకుల్లారా..? ఇలాంటి చిల్లర రాజకీయాలను సహించేలది లేదు, భయపడేది లేదు.
విద్యార్థులకు మద్దతిస్తామంటే అడ్డుకున్న పోలీసులు యూత్ కాంగ్రెస్ నేతలను ఎందుకు అడ్డుకోలేకపోయారు.ప్రభుత్వానికి పోలీసుశాఖ వంతపాడుతోందా..?అసలీ రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నాయా..? ఇంటలీజెన్స్ వర్గాలు ఏం చేస్తున్నాయి అని అన్నారు.ఇవాళ జరిగిన ఈ కాంగ్రెస్ దాడలను తీవ్రంగా ఖండిస్తున్నాం. సోమవారం దాడికి పాల్పడిన వారు తగిన మూల్యం చెల్లించక తప్పదు
మీకో న్యాయం.. మాకో న్యాయమా..?ఢిల్లీ ఘటనపై మా మంత్రి రాజీనామా చేయించాం అని అన్నారు.ఇప్పుడు రాష్ట్రం లో పాల్ టెక్నిక్ విద్యార్థుల నిరసనలను అడ్డుకుని దాడులు చేస్తున్నందుకు రేవంత్ రెడ్డికూడా రాజీనామా చేయాలి,మీకు దమ్ముంటే మీ సీఎం తో రాజీనామా చేయించండి ఇదేనా



కాంగ్రెస్, రేవంత్ రెడ్డి సంస్కృతి ఆమె దుయ్యబట్టారు.

# ఓటరు జాబితా సవరణలో పారదర్శకతకు పెద్దపీట

**అనామలీస్, నాన్-మ్యాపింగ్ కేసులను నిబంధనల ప్రకారం పరిష్కరించాలి**

**కలెక్టర్ దీపక్ తివారి**

**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 31( ప్రజా జ్యోతి):** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో భాగంగా గుర్తించిన అనామలీస్, నాన్-మ్యాపింగ్ కేసులకు సంబంధించి ఓటర్లు సమర్పించే అవసరమైన పత్రాలను హియరింగ్‌కు ముందే బీఎల్ఓలు తమ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ సూచించారు. హియరింగ్‌కు హాజరైన ఓటర్లు, అధికారులతో కూడిన గ్రూప్ ఫొటోతో పాటు హాజరు పట్టికను కూడా బీఎల్ఓ యాప్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. బీఎల్ఓల యాప్‌లో నమోదైన వివరాలను ఏఈఆర్ఓలు తమ లాగిన్‌లో పరిశీలించి, ధ్రువీకరించిన అనంతరం డీఈఓ లాగిన్‌కు పంపాలని సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం కేసులను పరిష్కరించి, మొత్తం ప్రక్రియను సెప్టెంబర్ 19లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్దేశిత తేదీన అవసరమైన ఆధారాలతో హియరింగ్‌కు హాజరయ్యేలా బీఎల్ఓలు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎన్నికల సంఘం ఆమోదించిన పత్రాల్లో ఏదైనా ఒకదాన్ని ఓటరు సమర్పించినప్పుడు, సంబంధిత పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఎన్నికల సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేసి ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కలెక్టర్ దీపక్ తివారి సూచించారు. ఈ సమావేశంలో డీఆర్వో స్వర్ణలత, జడ్పీ సీఈఓ సుధీర్, ఎన్నికల విభాగం అధికారి నెమత్ హాలీ, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.


# ఓటరు జాబితా సవరణలో పారదర్శకతకు పెద్దపీట

అనామలీస్, నాన్-మ్యాపింగ్ కేసులను నిబంధనల ప్రకారం పరిష్కరించాలి
కలెక్టర్ దీపక్ తివారి

**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 31( ప్రజా జ్యోతి):** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో భాగంగా గుర్తించిన అనామలీస్, నాన్-మ్యాపింగ్ కేసులకు సంబంధించి ఓటర్లు సమర్పించే అవసరమైన పత్రాలను హియరింగ్‌కు ముందే బీఎల్ఓలు తమ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ సూచించారు. హియరింగ్‌కు హాజరైన ఓటర్లు, అధికారులతో కూడిన గ్రూప్ ఫొటోతో పాటు హాజరు పట్టికను కూడా బీఎల్ఓ యాప్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. బీఎల్ఓల యాప్‌లో నమోదైన వివరాలను ఏఈఆర్ఓలు తమ లాగిన్‌లో పరిశీలించి, ధ్రువీకరించిన అనంతరం డీఈఓ లాగిన్‌కు పంపాలని సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం కేసులను పరిష్కరించి, మొత్తం ప్రక్రియను సెప్టెంబర్ 19లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్దేశిత తేదీన అవసరమైన ఆధారాలతో హియరింగ్‌కు హాజరయ్యేలా బీఎల్ఓలు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎన్నికల సంఘం ఆమోదించిన పత్రాల్లో ఏదైనా ఒకదాన్ని ఓటరు సమర్పించినప్పుడు, సంబంధిత పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఎన్నికల సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేసి ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కలెక్టర్ దీపక్ తివారి సూచించారు. ఈ సమావేశంలో డీఆర్వో స్వర్ణలత, జడ్పీ సీఈఓ సుధీర్, ఎన్నికల విభాగం అధికారి నెమత్ హాలీ, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.






# ప్రజావాణిలో రెండు వినతులు స్వీకరణ



**కొంపల్లి, ఆగస్టు 31 (ప్రజా జ్యోతి )** కొంపల్లి సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డి. లావణ్య ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం రెండు వినతి పత్రాలు అందాయి.
వీధి దీపాలు పనిచేయకపోవడంతో వాటిని పరిశీలించి మరమ్మతులు చేపట్టి పునరుద్ధరించాలని ఒకరు వినతి సమర్పించారు. అలాగే ఇంటి నంబర్ 29-96కు అనుసంధానమైన ఫోన్ నంబర్‌ను తొలగించాలని మరో వినతి అందింది.
ప్రజల నుంచి స్వీకరించిన వినతులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, సమస్యలను త్వరితగతిన పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ డి. లావణ్య ఆదేశించారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు.

# విద్యుత్ సరఫరా లో అంతరాయము

**ఉప్పల్,ఆగస్టు31,ప్రజాజ్యోతి:** చెట్ల కొమ్మల తొలగింపు మరియు ఫీడర్ నిర్వహణ పనుల నిమిత్తం,మంగళవారం నాడు 11 ఖఎ ఫీడర్‌కు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగనుందని విద్యుత్ నిర్వహణ ఏఈ ఆపరేషన్ హబ్సిగూడ టి జి ఎస్ పి డి సి ఎల్ తెలిపారు అంతరాయం కలిగిన ఫీడర్స్ ఏరియాలు 1) 11 ఖఎ రవీంద్ర నగర్ ఫీడర్:
33/11 కేవీ సబ్‌స్టేషన్ ( ఎస్ ఎస్ ) నం. 8 నుండి సరఫరా అయ్యే ఈ ఫీడర్‌కు మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు విద్యుత్ నిలిపివేత ఉంటుంది.

**ప్రభావిత ప్రాంతాలు:**
హబ్సిగూడ సెక్షన్ పరిధిలోని ఎస్ ఎస్ నగర్, జె ఎస్ ఎన్ కాలనీ,మహేశ్వరి నగర్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ రోడ్ (గేట్ నం. 2) -లేన్ నం. 1 నుండి 18 వరకు, స్వాతి టిఫిన్స్,ఉడిపి హోటల్ తదితర ప్రాంతాలలో అంతరాయం కలగడం అని తెలియజేశారు

# ద్వారకానగర్ మల్టీపర్పస్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన




**కత్బుల్లాపూర్ ఆగష్టు 31(ప్రజాజ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల సర్కిల్ పరిధిలోని 284వ డివిజన్ గణేష్ నగర్‌లోని ద్వారకానగర్‌లో మల్టీపర్పస్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గౌ. దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో రూ.21.50 లక్షల నిధులు మంజూరు కాగా, ఈ నిధులతో చేపట్టనున్న నిర్మాణ పనులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, కాలనీల సమగ్ర అభివృద్ధికి, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మల్టీపర్పస్ హాల్ నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజలకు వివిధ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కే.ఎం. గౌరీష్ , డివిజన్ అధ్యక్షులు, వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్ లో ఉన్న ఖాళీ స్థలాలలో ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పై వినతి



**ఉప్పల్,ఆగస్టు31,ప్రజాజ్యోతి :** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎం ఎం సి ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తాను కలిసి ఉప్పల్ భగాయత్ రోడ్ నంబర్ 8--11 మధ్య ఉన్న విశాలమైన ఖాళీ స్థలాలు ప్రజలకు ఉపయోగ పడే విధంగా అభివృద్ధి చేయాలని వినతి చేయడం జరిగింది.ప్రత్యేకంగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లల కోసం వాకింగ్ ట్రాక్, పిల్లలకు ఆట స్థలం ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. చుట్టూ ప్రహరీ గోడ ఉండటం వల్ల ప్రజలకు సురక్షితమైన వాతావరణం కూడా అందుబాటులో ఉంటుందని వివరించడం జరిగింది,ప్రస్తుతం అక్కడ స్విమ్మింగ్ పూల్, జంపింగ్ తదితర ఏర్పాట్లపై ఆలోచనలు ఉన్నాయని కమిషనర్ తెలిపారు. అయితే ప్రజల అవసరాలకు అనుగుణంగా వాకింగ్ ట్రాక్, పిల్లల ఆట స్థలం వంటి సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని ప్రత్యేకంగా తెలియజేయడం జరిగింది.కమిషనర్ సానుకూలంగా స్పందించి, లేవనెత్తిన ప్రతి అంశాన్ని పూర్తిగా పరిశీలించి, త్వరతగతిన కార్యాచరణ చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉప్పల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రెండేళ్ల చదివే మీ భవిష్యత్తును నిర్ణయిస్తుంది

**ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వెల్కమ్ పార్టీ**

**మీ జీవితంలోనే అత్యంత విలువైన కాలమిది**

**తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**





**తాండూరు ఆగస్టు 31 ప్రజా జ్యోతి :-** రెండేళ్ల కాలమే మీ బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. సోమవారం రోజు తాండూరు పట్టణంలోని తులసీ గార్డెన్స్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వెల్ కమ్ పార్టీ కార్యక్రమానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ జీవితంలో రెండేళ్ల ఇంటర్ చదువు మీ బంగారు భవిష్యత్తుకు మార్గం చూపుతోందన్నారు. కళాశాల అంటేనే ఒక్క రంగుల ప్రపంచం ఇక్కడ కులాలు,మతాలకు చోటు లేకుండా స్వచ్ఛమైన స్నేహం, ఆత్మీయతల మధ్య విద్యా సంవత్సరాలు కొనసాగుతాయని చెప్పారు. కళాశాల జీవితాన్ని కేవలం చదువుకే పరిమితం చేయకుండా మంచి ఆలోచనలతో చదువులో రాణిస్తూనే జీవిత గమ్యానికి దారులు వేయాలన్నారు.ఇది కేవలం రెండు సంవత్సరాల చదువు కాదు మీ జీవితానికి దిశానిర్దేశం చేసి భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకునే దశ అని చెప్పారు.మీకు జీవితంలో ఏం కావాలో కూడ ఇప్పుడే నిర్ణయించుకోండన్నారు. జీవితంలో విజయం సాధించడానికి డబ్బు కంటే లక్ష్యం ముఖ్యం మని చెప్పారు. అదృష్టం కంటే కష్టం ముఖ్యం. పేదరికం మీ భవిష్యత్తును నిర్ణయించదు. మీ పరిస్థితులు మీ గమ్యాన్ని నిర్ణయించవన్నారు. మీ కోసం ఎన్నో త్యాగాలు చేస్తున్న తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించాలని సూచించారు. మీరు జీవితంలో ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా, మిమ్మల్ని ఈ స్థాయికి తీసుకొచ్చిన తల్లిదండ్రులను ఎప్పటికీ మర్చిపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజబాల్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ శంకర్ నాయక్, ప్రజాప్రతినిధులు, కళాశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# చంపాపేట్ ఎంఆర్ పిఎస్ అధ్యక్షుడిగా ఎస్.బిసన్న



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 31(ప్రజాజ్యోతి)** చంపాపేట్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ వాడ నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎన్నుకోవడం జరిగింది. అంబేద్కర్ వాడ అధ్యక్షుడిగా ఎస్.బిసన్న మాదిగ, ఉపాధ్యక్షులుగా మహేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా ఎం. క్రాంతి మాదిగ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం మాజీ ఇన్చార్జి బత్తిన సుధాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తో కలిసి నూతన ఎమ్మార్పీఎస్ కమిటీకి అభినందనలు తెలుపుతూ నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్లె పోగు రాజు మాదిగ, బైగళ్ళ రాము మాదిగ నరసింహ మాదిగ, సురేష్ మాదిగ, నర్సింగ్ రావు మాదిగ, పైగల రావు మాదిగ, దుబ్బ శీను మాదిగ, నాగరాజు మాదిగ, భాస్కర్ మాదిగ నూతన ఎమ్మార్పీఎస్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఎమ్మార్పీఎస్ నూతన కమిటీలు 30 సంవత్సరాల వయస్సు గల యువకులకు అవకాశం కల్పించి వారిని ఎమ్మార్పీఎస్ ను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని ఎల్బీనగర్ నియోజకవర్గం ఎం ఆర్ పి ఎస్ మాజీ ఇంచార్జ్ బత్తినసుధాకర్ మాదిగ తెలిపారు. ఈ కమిటీలో కిరణ్, భాస్కర్, అశోక్, శ్రీకాంత్, సుధాకర్, అశోక్, పరశురాం, రాజు, చింటూ, ప్రవీణ్, రూపేష్, కరీం, కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

# ఒంటరి మహిళలే టార్గెట్ బంగారు ఆభరణాలే లక్ష్యం!

**అంతర్రాష్ట్ర దొంగను అరెస్ట్ చేసిన వికారాబాద్ సిసిఎస్ పోలీసులు**

**తాండూరు టౌన్‌లో 5 కేసులు, కర్ణాటకలో మరో 3 కేసులు ఛేదింపు**

**24 తులాల బంగారం చోరీల్లో నిందితురాలి ప్రమేయం**




**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 31( ప్రజా జ్యోతి) :** ఒంటరిగా నివసించే వితంతు, వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకుని వారి దృష్టిని మరల్చి బంగారు ఆభరణాలను అపహరిస్తున్న అంతర్రాష్ట్ర నిందితురాలిని వికారాబాద్ సిసిఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితురాలి నుంచి తాండూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఐదు కేసులతో పాటు కర్ణాటక రాష్ట్రంలోని మరో మూడు కేసులను పోలీసులు ఛేదించారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఆదేశాల మేరకు మహిళలు, వృద్ధుల భద్రతపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. తాండూరు టౌన్ పరిధిలో వరుసగా చోటుచేసుకున్న బంగారు ఆభరణాల చోరీ కేసులను ఛేదించే బాధ్యతను వికారాబాద్ సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ బల్వంత్ రాయ్కు అప్పగించారు. పరిచయం పెంచుకుని దృష్టి మరల్చి చోరీ : నిందితురాలు ముందుగా ఒంటరిగా నివసించే వితంతు మహిళలు, వృద్ధ మహిళలను గుర్తించేది. వారితో పరిచయం పెంచుకుని వివిధ విషయాలు మాట్లాడటం, వారి దృష్టిని మరల్చడం ద్వారా వారు ధరించిన బంగారు గొలుసులు, నెక్లెస్‌లు, గాజులు తదితర ఆభరణాలను చోరీ చేసేది. ఒకే ప్రాంతానికి పరిమితం కాకుండా ఇతర రాష్ట్రాలకు వెళ్లి కూడా ఇదే తరహాలో నేరాలకు పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. తాండూరులో 9.5 తులాల బంగారం చోరీ: సిసిఎస్ పోలీసులు చేపట్టిన దర్యాప్తులో తాండూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిందితురాలి ప్రమేయం ఉన్న 5 కేసులు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసుల్లో మొత్తం సుమారు 9.5 తులాల బంగారు ఆభరణాలు అపహరించినట్లు పోలీసులు గుర్తించారు. తాండూరు కేసుల దర్యాప్తులో భాగంగా నిందితురాలు కర్ణాటక రాష్ట్రంలోని గదగ్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2 కేసులు, నవనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 1 కేసు ఇదే తరహాలో చేసినట్లు గుర్తించారు. ఈ మూడు కేసుల్లో కలిపి మరో 14.5 తులాల బంగారు ఆభరణాలు చోరీ చేసినట్లు దర్యాప్తులో తేలింది. సాంకేతిక ఆధారాలతో పట్టుకున్న పోలీసులు: వరుస చోరీలపై ప్రత్యేక దృష్టి సారించిన సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ బల్వంత్ రాయ్ నేతృత్వంలోని బృందం నేరం జరిగిన ప్రాంతాలు, బాధితుల వివరాలు, నేరం చేసిన విధానం, నిందితురాలి కదలికలను క్షుణ్ణంగా పరిశీలించింది. సాంకేతిక ఆధారాలను విశ్లేషించి కేసుల మధ్య ఉన్న సారూప్యతలను గుర్తించారు. తాండూరులో జరిగిన చోరీలకు, కర్ణాటకలో నమోదైన కేసులకు మధ్య ఉన్న నేర విధానాన్ని పోల్చి పరిశీలించడంతో నిందితురాలి ఆచూకీ లభించింది. అంతేకాకుండా నిందితురాలి క్రిమినల్ బ్యాక్‌గ్రౌండ్‌ను పరిశీలించగా మహారాష్ట్రలోని సోలాపూర్ జిల్లాలో ఎం ఐ డి సి పోలీస్ స్టేషన్ పరిధిలో 3 కేసులు, బర్షి పోలీస్ స్టేషన్ పరిధిలో 1 కేసు, హైదరాబాద్ సిటీ మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 1 కేసు గతంలో నమోదైనట్లు పోలీసులు గుర్తించారు. అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఈ సందర్భంగా సి సి ఎస్ ఇన్‌స్పెక్టర్ బల్వంత్ రాయ్ మాట్లాడుతూ.. ఒంటరిగా నివసించే వితంతు మహిళలు, వృద్ధులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా దృష్టి మరల్చే విధంగా వ్యవహరించినా, అనుమానాస్పదంగా ప్రవర్తించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. విలువైన బంగారు ఆభరణాలతో ఒంటరిగా బయటకు వెళ్లే సమయంలో మహిళలు మరింత జాగ్రత్తగా ఉండాలని, అపరిచితుల మాటలను నమ్మి వారి వెంట వెళ్లడం లేదా వ్యక్తిగత వివరాలను వెల్లడించడం చేయవద్దని సూచించారు. నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీసు బృందానికి అభినందనలు ఈ కేసుల దర్యాప్తును సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ బల్వంత్ రాయ్, తాండూరు టౌన్ ఎస్సై మమత ఆధ్వర్యంలో హెచ్ సి లు జయవర్ధన్, శివకుమార్, పి సి లు రామకృష్ణ, సాయప్ప, శివరాజ్, పాండు, రాజు, రవీందర్, డబ్ల్యూ పిసి గాయత్రి సమన్వయంతో చేపట్టారు. కేసులను సమర్థవంతంగా ఛేదించిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా అదనపు ఎస్పీ రాజేశ్ మీనా అభినందించారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై తక్షణ చర్యలు

**110 వినతులు స్వీకరించిన అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్**



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 31( ప్రజా జ్యోతి):** ప్రజావాణిలో ప్రజలు సమర్పించే ఫిర్యాదులపై సత్వరమే చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటాచారితో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతిపత్రాలను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అదనపు కలెక్టర్‌కు వివరించి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మొత్తం 110 ఫిర్యాదులు, వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజలు సమర్పించిన ప్రతి వినతిని సంబంధిత శాఖల అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించాలని అదనపు కలెక్టర్ సూచించారు. నిబంధనల మేరకు సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజా సేవలు అర్హులైన వారికి సక్రమంగా అందేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్వో స్వర్ణలత, జెడ్పీ సీఈవో సుధీర్, డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆపదలో ఆపన్నహస్తం.. సర్పంచ్ కిష్టయ్య మానవత్వం

**ఇసుబ్ అలీ కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం.. బాధలో పాలుపంచుకున్న గ్రామ పెద్ద**



**మోమిన్‌పేట్: ఆగస్టు 31 (ప్రజా జ్యోతి)** ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి గ్రామ సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య మానవత్వాన్ని చాటుకున్నారు. వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండల పరిధిలోని కేసారం గ్రామానికి చెందిన ఎండీ. ఇసుబ్ అలీ శనివారం అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ఇసుబ్ అలీ మృతి విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య వెంటనే కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి కుటుంబం తీవ్ర విషాదంలో ఉన్న సమయంలో వారికి ధైర్యం చెప్పి, తనవంతు సహాయంగా రూ.5,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. కుటుంబానికి అండగా నిలిచే ప్రతి అవకాశం తనకు బాధ్యతగా భావిస్తానని సర్పంచ్ కిష్టయ్య తెలిపారు. ఇసుబ్ అలీ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన సర్పంచ్ కిష్టయ్యను గ్రామస్థులు అభినందించారు. ఆపదలో ఉన్న వారికి తోడుగా నిలవడమే నిజమైన మానవత్వమని చాటుతూ సర్పంచ్ కిష్టయ్య అందించిన ఆర్థిక సహాయం గ్రామంలో పలువురి ప్రశంసలు అందుకుంది.

# ఓరబ్బా.. మళ్లీ వేశాడు సాంగు..

**జర్నలిస్ట్ కేపీ 9వ పాట విడుదల చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**కేపీ అంటేనే ఓ అద్భుతం.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**జర్నలిస్టు కేపీకి అభిమానుల కళాభివందనం..**

**యుగంధర్ చిత్రంలోని ఒరబ్బా వేసుకున్నా కిల్లి.. పాటతో దుమ్ము దులిపిన కేపీ**

**అద్భుతంగా చిత్రీకరించిన రాజు మాస్టర్..**

**ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, బాబర్ ఖాన్, తాండ్ర విశాల తదితరులు..**

**పాటకు నిర్మాతగా కేపీ సతీమణి శ్యామల**






**కొత్తూరు ఆగస్టు 31 (ప్రజా జ్యోతి)** ఓ రబ్బా వేసుకున్నా కిళ్ళి.. 70వ దశకంలో విడుదలైన యుగంధర్ చిత్రంలో ఎన్టీఆర్ పాడిన ఈ పాటను ఎవరు మర్చిపోరు.. అలాంటి పాటకు మరోసారి తన అభినయంతో ప్రాణం పోస్తూ జర్నలిస్ట్ కేపీ తన 9వ పాటను విడుదల చేశాడు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై మొబైల్ అడ్డాలో మొదటిసారి పాటను తెరపైన చూపించారు. డాన్స్ మాస్టర్ రాజు నిర్వహణలో గతంలో జర్నలిస్టు కేపీ చేసిన పాటలన్నీ జనాదరణ పొందాయి. అదే రీతిలో వెలుగులోకి వచ్చిన ఈ పాట కూడా చూపర్లను విపరీతంగా ఆకట్టుకుంది. ఈలలు వేస్తూ పాటను చూసి అతిథులు ఆనందాన్ని పొందారు. కెపి సతీమణి శ్యామల ఈ పాటకు నిర్మాతగా వ్యవహరించగా, వర్ధమాన నటి మీను జయసుధ పాత్రలో కనిపించింది. చక్కటి సెట్టింగ్ ల మధ్య పాత తరహాలో కాకుండా ఇప్పటి జనరేషన్ ను ఆకట్టుకునేలా పాటను రూపొందించడం విశేషం. మొబైల్ అడ్డాలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీల నాయకులు, జర్నలిస్టులు, కేపీ మిత్రులు పాల్గొన్నారు.

**కేపీ అంటేనే ఓ అద్భుతం..**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ బెదురిపోకుండా ఒకవైపు జర్నలిస్టుగా తన అక్షరాలతో చైతన్యం తెస్తూ, మరోవైపు తరచూ తనలోని కళాకారుడికి పదును పెడుతూ పాట.. మాట.. ఆట.. ఇలా అన్ని రంగాలలో తనదైన ముద్ర వేస్తున్న కేపీ రూటే వేరని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఎన్నో కార్యక్రమాలు ఉన్నప్పటికీ ఈ పాటను తెరమీద చూస్తున్నప్పుడు అన్ని మరిచిపోయి ఆస్వాదించానని పేర్కొన్నారు. ఎందరో మహానటులు నటించి మెప్పించిన పాత పాటలను కొత్తగా చిత్రీకరించి నేటితనానికి అందిస్తూన్న కెపికి ఆయన అభినందనలు తెలిపారు, కొందరు కొన్ని మాత్రమే చేయగలరు.. నేను మాట్లాడగలను.. పాట పాడలేను.. కానీ కెపి తలుచుకుంటే ఏదైనా చేయగలడు. అది జర్నలిస్టు కేపీ కి మాత్రమే సాధ్యం.. అంటూ అభినందించారు. ఈ పాటకు నిర్మాతగా వ్యవహరించిన కేపీ సతీమణి శ్యామలను కూడా ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. నిరంతరం కష్టపడి జీవితాన్ని సాగించే కేపీ కుటుంబం ఎప్పుడూ బాగుండాలని కోరుకుంటానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఇలాంటి మంచి మంచి పాటలు కేపీ నుంచి భవిష్యత్తులో కూడా ఆశిస్తున్నామని పేర్కొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**మోమిన్ పేట్ మండలం లో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం**



**మోమిన్ పేట్. ఆగస్టు 31 (ప్రజా జ్యోతి)** పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం మోమిన్ పేట్ మండలంలోని కేసారం,సయ్యద్ అలీపూర్,కాస్లాబాద్ , కాస్లాబాద్ తండా గ్రామాలలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి ,మండల అధ్యక్షులు శంకర్ యాదవ్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కోస్గి సురేందర్ కలిసి ఇందిరమ్మ ఇళ్ల ను ప్రారంభించి వారికి నూతన వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు . నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ క్రమంలో..సయ్యద్ అలీపూర్ సర్పంచ్ ఉద్దాల లలిత జైపాల్, ఎన్కేపల్లి ఉప సర్పంచ్ అబ్దుల్ మనన్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సుభాష్ ,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వరాల సిరాజుద్దీన్, చంద్రయ్య,లాయక్ అలీ మానేయ్య నర్సింలు వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# మహిళలకు.. స్వయం ఉపాధి బాట

నైపుణ్యాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలి

ఫిక్కి స్టేట్ ప్రెసిడెంట్ గడ్డం సీతా రంజిత్‌రెడ్డి, చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి

శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్ల అందజేత



**చేవెళ్ల ఆగస్టు 31(ప్రజా జ్యోతి):** మహిళలు తమలోని నైపుణ్యాలను పెంపొందించుకుని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని ఫిక్కి స్టేట్ ప్రెసిడెంట్ గడ్డం సీతా రంజిత్‌రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి అన్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా చేపడుతున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఫిక్కి ఆధ్వర్యంలో చేవెళ్ల పట్టణ కేంద్రంలో 45 రోజులుగా నిర్వహించిన టైలరింగ్, మగ్గం శిక్షణ కార్యక్రమం సోమవారం ముగిసింది. శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టైలరింగ్, మగ్గం వంటి వృత్తుల్లో నైపుణ్యం సాధిస్తే ఇంటి వద్దనే ఉపాధి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవడంతో పాటు సొంతంగా ఆదాయం సమకూర్చుకునేందుకు ఇలాంటి శిక్షణలు దోహదపడతాయని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక సాధికారతకు ఫిక్కి చేపడుతున్న శిక్షణ కార్యక్రమాలు ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. శిక్షణ పొందిన మహిళలు నేర్చుకున్న నైపుణ్యాలను ఆచరణలో పెట్టి స్వయం ఉపాధి మార్గంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. శిక్షణ పూర్తి చేసిన మహిళలను అభినందించారు. కార్యక్రమంలో ఫిక్కి ప్రతినిధి స్మిత, కౌన్సిలర్లు బండారి శైలజ ఆగి రెడ్డి, మంగలి కల్యాణి యాదగిరి, అత్తెల్లి మనీషా అనంత్‌రెడ్డి, దప్పు సువర్ణచందు, బక్కరెడ్డి మాధవి యాదిరెడ్డి, కరేకె మీనాక్షి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దాడులు చేస్తే.. ఊరుకునేది లేదు

బీజేపీ కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్‌రెడ్డి



**చేవెళ్ల, ఆగస్టు 31(ప్రజా జ్యోతి):** తెలంగాణ బీజేపీ కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దాడికి పాల్పడటం తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు. రాజకీయ విభేదాలను దాడులు, విధ్వంసాల వరకు తీసుకెళ్లడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని పేర్కొన్నారు. ఘటనకు బాధ్యులైన వారిపై వెంటనే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అనంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయ పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు సహజమని, విధానాలను విమర్శించడంతో పాటు ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. అయితే దాడులకు పాల్పడటం, కార్యాలయాలను ధ్వంసం చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు. రాజకీయ పోరాటం విధానాలతో ఉండాలి.. విధ్వంసాలతో కాదు.. ప్రశ్నలకు సమాధానం చర్చలతో ఉండాలి.. దాడులతో కాదు అని అన్నారు. మహాత్మాగాంధీ దేశానికి అహింసా మార్గాన్ని చూపించారని, గాంధీజీ సిద్ధాంతాలను మాట్లాడే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దాడులకు పాల్పడటం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. గాంధీజీ చూపిన అహింసా మార్గాన్ని విస్మరిస్తే.. మీ గాంధీ భవన్ ను నేలమట్టం చేసే సత్తా బీజేపీ నాయకులకు కార్యకర్తలకు ఉందని హెచ్చరించారు. బీజేపీ కార్యకర్తలను ఎవరూ బలహీనులుగా భావించవద్దని అనంత్‌రెడ్డి అన్నారు. శాంతిని కోరుకుంటామని, అయితే అన్యాయాన్ని సహించబోమని తెలిపారు. చట్టాన్ని గౌరవిస్తామని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు పోరాడతామని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో దాడులకు తావులేకుండా రాజకీయ పార్టీలు సంయమనంతో వ్యవహరించాలని సూచించారు.

# మామిడి చెరువు స్థలాన్ని కబ్జా, అక్రమంగా షెడ్ల నిర్మాణం..!

మొయినుద్దీన్ ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు



**నందిగామ, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):** కొత్తూరు మండల పరిధిలోని పెంజర్ల గ్రామ శివారులో ఉన్న మామిడి చెరువు స్థలాన్ని కొందరు అక్రమంగా ఆక్రమించి షెడ్ల నిర్మాణం చేస్తున్నారు అని స్థానికులు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేసినారు. ఈ సందర్భంగా మొయినుద్దీన్ రెవెన్యూ ఇరిగేషన్ అధికారులకు లిఖితపూర్వకంగా పిర్యాది చేశారు. అధికారులు వెంటనే స్పందించి సర్వే చేసి కబ్జాకు గురి అయిన స్థలాన్ని కాపాడాలని ఆయన తెలిపారు. అక్రమంగా స్థలాన్ని కబ్జా చేసి షెడ్ లు నిర్మాణం చేసి కిరాయిలకు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని అన్నారు.

# శరీరానికి యోగ - మనసుకు ఆధ్యాత్మికత అవసరం

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 31(ప్రజా జ్యోతి):** శరీర ఆరోగ్యానికి యోగ ఎంత అవసరమో.. మనశ్శాంతికి ఆధ్యాత్మికత కూడా అంతే అవసరమని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. ధారూర్ మండల కేంద్రంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొన్నారు. అనంతరం బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన స్వామివారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న డాక్టర్ మెతుకు ఆనంద్, ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులతో ఆప్యాయంగా ముచ్చటించి, ఆధ్యాత్మికత మనిషిలో ప్రశాంతత, సానుకూల ఆలోచనలను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి నిర్వాహకులు, స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో లింగమయ్య స్వామికి ఘనంగా బోనాల మహోత్సవం





వికారాబాద్ జిల్లా చౌడాపుర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ జంబుల రజిత నర్సింలు,ఉప సర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్ మరియు గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా శ్రీశ్రీశ్రీ లింగమయ్య స్వామికి పోతురాజుకు బోనాల మహోత్సవాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకుని భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా వెళ్లి లింగమయ్య స్వామికి బోనాలను సమర్పించారు.ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు.గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ పెద్దలు,నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో నిర్వహించే ఈ బోనాల కార్యక్రమంలో గ్రామ మహిళలు ఉత్సాహంగా పాల్గొని సంప్రదాయాలను కొనసాగించడం విశేషం.

# మానవత్వం చాటుకున్న మాజీ సర్పంచ్



**యాలాల్ ఆగస్టు 31 ప్రజా జ్యోతి** ఆపదలో ఉన్నవారికి తాను ఉన్నానని అభయహస్తం అందిస్తూ ప్రతి ఒక్కరికి తన అనిపించుకుంటూ ముందుకు సాగుతున్నారు హాజీపూర్ మాజీ సర్పంచ్ ఓంగోని బాయ్ శ్రీనివాస్. సోమవారం యాలాల మండల పరిధిలోని హాజీపూర్ గ్రామంలో గ్రామస్తురాలు గురు బాలమని మరణించిన సంగతి తెలుసుకొని దహన సంస్కారాల నిమిత్తం రూ. 5000 మృతురాలి భర్త గురు మొగులప్పకు రచూరి రాజు. వార్డ్ మెంబర్ ఎస్మాయిల్, పెంద్యాల శ్రీనివాస్, గ్రామ పెద్దలతో కలసి అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. గతంలో గ్రామంలో జరిగే ఏ పండుగైనా తాను ముందుండి ఖర్చుకు వెనకాడకుండా ప్రతి పండుగను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు మాజీ సర్పంచ్ శ్రీనివాస్. నూతనంగా వివాహం చేసుకున్న జంటలకు పూస్తే మట్టలు అందించి ఒక అన్నగా ప్రేమాభిమానాలను పంచారు. చదువులో ముందుండి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థుల పట్ల మానవత్వాన్ని చాటుకుంటూ వారిని వివిధ ప్రముఖ ప్రైవేటు విద్యాసంస్థలలో చేర్పించి వారికి అయ్యే ఖర్చును తానే భరిస్తూ ముందుకు సాగుతున్నారు. గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా తాను ముందుండి వారికి ఆర్థికంగా భరోసానందించి ముందుకు వెళ్తున్నారు శ్రీనివాస్. గ్రామ సమస్యలను సమస్యలుగా భావించి ప్రతి సమస్య పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తూ ముందుకు వెళ్లడం పై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పదవి ఉన్నా పదవి లేకపోయినా శ్రీనివాస్ ఆత్మీయ బంధువలే గ్రామస్తులకు చేదోడు వాదోడుగా ఉండి రాజకీయపరంగా ముందుకు సాగుతూ స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కి అత్యంత ప్రీతిపాత్రమైన నమ్మకమైన రాజకీయ నాయకుడిగా ముందుకు వెళ్తున్నారు. భవిష్యత్తులో రాజకీయపరంగా మరిన్ని మంచి పదవులు అందుకొంటా అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

# చేవెళ్లలో 'మన నేచురల్ డైరీ'

ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి



**చేవెళ్ల ఆగస్టు 31(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని చేవెళ్ల విలేజ్ రోడ్డులో పోస్టాఫీసు సమీపంలో ఏర్పాటు చేసిన 'మన నేచురల్ డైరీ' నూతన దుకాణాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్, 15వ వార్డు కౌన్సిలర్ బండారి శైలజ ఆగి రెడ్డితో కలిసి ఆమె దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను అందించి ప్రజల ఆదరణ పొందాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు, మంగళి కళ్యాణి యాదగిరి, మాధవి యాదిరెడ్డి, మనిషా అనంతరెడ్డి, ప్రజాప్రతినిధులు, నిర్వాహకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో విద్యార్థులకు అందించిన సేవలు ఎప్పటికీ మరువలేనివి

జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయుడు మల్లేశం



**మోమిన్ పేట, ఆగస్టు 31( ప్రజా జ్యోతి )** వీటినిర్వాహణలో విద్యార్థులకు అందించిన సేవలు ఎప్పటికీ మరువలేనివని జిల్లా పరిషత్ ప్రధాన ఉపాధ్యాయుడు మల్లేశం పేర్కొన్నారు, సోమవారం వెల్ చాల్ గ్రామంలో అంగన్వాడి టీచర్ గా విధులు నిర్వహిస్తున్న అరుణ పదవీ విరమణ సన్మాన సభ నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగి పదవీకాలంలో విద్యార్థులకు, గర్భిణీ బాలింతలకు, అందించిన సేవలు ఎప్పటికీ మరువలేను అని అన్నారు, ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని, గ్రామ పదవిలో చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కావలి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మున్నూరు విట్టల్ నియోజకవర్గ నాయకుడు, ఎం మధుసూదన్ రెడ్డి,ఉప సర్పంచ్, రమేష్, బి ఆర్ఎస్ బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు బి కృష్ణయ్య ,యువ నాయకుడు నరహరి, విద్యా కమిటీ మాజీ చైర్మన్ నర్సింలు, మాధవ రెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్ పుష్పలత, వైష్ణవి, వివిధ గ్రామాల అంగన్వాడి కార్యకర్తలు వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మొరంగ పల్లిలో ఉ పందుకున్న నూతన ఇందిరమ్మ గృహప్రవేశలు



**మోమిన్ పెట్. ఆగస్టు 31 (ప్రజా జ్యోతి )** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతన పూర్తి అవుతున్నాయని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి పేర్కొన్నారు అర్హులైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలని సూచించారు సోమవారం మండల పరిధిలోని మొరంగ పల్లిగ్రామంలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డంప్రసాద్ ఆదేశానుసారం నూతన గృహ ప్రవేశాలను మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నె శంకర్ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కోస్గి సురేందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్ డిసిసి కార్యదర్శిలు మానయ్య వెంకటయ్య లతో కలిసి రిబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించి ఇందిరమ్మ ఇల్లు దంపతులు ఉప్పరి లక్ష్మి శంకరయ్య బోమెర్ల శ్రీకళ విరేశం కు నూతన వస్త్రాలుసమర్పించారు ఈ సందర్భంగా నాయకులకు సన్మానించారు ఈ సందర్భంగా మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్. వై మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు కచ్చితంగా వస్తాయని వారు ధీమా వ్యక్తం చేశారు ఇండ్లు పూర్తయిన వారికి త్వరలో పూర్తి బిల్లు వస్తుంది అన్నారు కార్యక్రమశీలో నాయకులు మహంత్ స్వామి నరసింహులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# కీర్తిశేషులు దామోదర్‌రావు జ్ఞాపకార్థం సేవా స్ఫూర్తి

మల్కన్‌గిరి ఎంపీపీఎస్ పాఠశాలకు రూ.26 వేలతో గ్రిల్స్ ఏర్పాటు

విద్యార్థుల భద్రతకు హైకోర్టు అడ్వకేట్ రవికుమార్ చేయూత..

గ్రామస్తులు, తల్లిదండ్రుల కృతజ్ఞతలు





**బషీరాబాద్, ఆగస్టు 31, ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మల్కన్‌గిరి ఎంపీపీ ఎస్ పాఠశాల వరండా కీర్తిశేషులు దామోదర్‌రావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, హైకోర్టు అడ్వకేట్ రవికుమార్ సేవా కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని పాఠశాలకు రూ.26 వేల వ్యయంతో గ్రిల్స్ ఏర్పాటు చేశారు.విద్యార్థుల భద్రత కోసం పాఠశాలకు గ్రిల్స్ ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సంతోషం వ్యక్తం చేశారు. దామోదర్‌రావు జ్ఞాపకార్థం సేవా కార్యక్రమం చేపట్టి విద్యార్థులకు అండగా నిలిచిన అడ్వకేట్ రవికుమార్‌కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# ఒకే రకమైన అక్రమ నిర్మాణములపై రెండు విధాల చర్యలు

**ఒకరికి పూర్తిగా కూల్చివేత మరి ఒకరికి సీజ్ చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు**




**శేరిలింగంపల్లి, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):** అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో మియాపూర్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు ఒకే విధానాన్ని పాటించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకచోట అక్రమ షెడ్డును పూర్తిగా కూల్చివేసిన అధికారులు, మరోచోట సీజ్‌తో సరిపెట్టడం వెనుక కారణాలేమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.
మియాపూర్ సర్కిల్ పరిధిలోని బికే ఎన్‌క్లేవ్‌లో నిర్మించిన అక్రమ షెడ్డును టౌన్‌ప్లానింగ్ అధికారులు ఇటీవల పూర్తిగా కూల్చివేశారు. అదే సమయంలో దీప్తిశ్రీనగర్‌లో గుర్తించిన మరో అక్రమ షెడ్డును మాత్రం సీజ్ చేసి వదిలేశారని స్థానికులు అంటున్నారు. రెండూ అక్రమ నిర్మాణాలేనని అధికారులు గుర్తించినప్పుడు చర్యల్లో ఈ తేడా ఎందుకు వచ్చిందని నిలదీస్తున్నారు. ఇదే బీకే ఎంక్లవే లో అక్రమ నిర్మాణాలు నిర్మించినట్లు చెబుతున్న అధికారులు కేవలం అంతస్తుకు ఒక రంధ్రం పెట్టి వదిలిన పరిస్థితి చూసిన స్థానికులు కూల్చివేత ప్రక్రియను పూర్తిస్థాయిలో చేపట్టలేదనే ఆరోపణలు ఉన్నాయి. కొన్ని అంతస్తులపైనే చర్యలు తీసుకుని మిగిలిన నిర్మాణాన్ని వదిలేశారా? నిబంధనల ప్రకారం ఎంతవరకు తొలగించారు? భవన యజమానికి ఏమైనా చట్టపరమైన అనుమతులు లేదా న్యాయస్థానం నుంచి ఉత్తర్వులు ఉన్నాయా? అనే అంశాలను అధికారులు బహిర్గతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**చర్యల్లో తేడా.. అనుమానాలకు కారణం**

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకునేటప్పుడు స్థలం విస్తీర్ణం, నిర్మాణ దశ, కోర్టు ఉత్తర్వులు, అనుమతుల స్థితి వంటి అంశాల ఆధారంగా నిర్ణయాలు మారే అవకాశం ఉంటుంది. అయితే ఆ వివరాలను అధికారులు ప్రజలకు వెల్లడించకపోతే సహజంగానే అనుమానాలు తలెత్తుతాయి. ఒకే సర్కిల్‌లో ఒక నిర్మాణాన్ని పూర్తిగా కూల్చివేసి, మరొకదానిని సీజ్ చేసి వదిలేయడం పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.
ఎవరిపైనా కక్షసాధింపు చర్యలు ఉండకూడదని, అదే సమయంలో ప్రభావశీలులకు మినహాయింపులు ఇచ్చే పరిస్థితి కూడా రాకూడదని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. మూడు నిర్మాణాలకు సంబంధించిన అనుమతులు, జారీ చేసిన నోటీసులు, చేపట్టిన చర్యలు, తదుపరి కార్యాచరణ వివరాలను మియాపూర్ సర్కిల్ అధికారులు ప్రకటించాలని కోరుతున్నారు. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారుల వివరణ వెలువడాల్సి ఉంది.

# ఉద్యమానికి కొత్త ఊపు.. ఎంఆర్‌పీఎస్‌కు కొత్త సారథులు!

**క్షేత్రస్థాయి నుంచి ఉద్యమాన్ని బలోపేతం చేయాలి:**
**ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ శివశంకర్ మాదిగ**
**చేవెళ్ల మండల అధ్యక్షుడిగా కొండాపురం మల్లేష్.. టౌన్ అధ్యక్షుడిగా కొజ్జంకి యాదయ్య**





**చేవెళ్ల, ఆగస్టు 31(ప్రజా జ్యోతి):** పీడిత వర్గాల హక్కుల కోసం ఉద్యమాన్ని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని ఎంఆర్‌పీఎస్ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ బ్యాతల శివశంకర్ మాదిగ అన్నారు. అన్ని వర్గాలకు మేలు జరిగేలా, అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం ఐక్యంగా, నిర్మాణాత్మకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఆర్‌పీఎస్ నూతన మండల కమిటీల పునర్నిర్మాణంలో భాగంగా చేవెళ్ల మండల, మున్సిపాలిటీ టౌన్ కమిటీల ఎన్నిక నిర్వహించారు.
శివశంకర్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎంఎస్పీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు రావుగల్ల బాబు మాదిగ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీలను ఎన్నుకున్నారు. చేవెళ్ల మండల అధ్యక్షుడిగా కొండాపురం మల్లేష్, మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షుడిగా కొజ్జంకి యాదయ్య ఎన్నికయ్యారు. నూతన కమిటీలు క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాడాలని శివశంకర్ మాదిగ సూచించారు. పీడిత వర్గాల గొంతుకగా నిలిచి సామాజిక న్యాయం కోసం ఉద్యమించాలని కోరారు. మందకృష్ణ మాదిగ ప్రకటించే భవిష్యత్ కార్యాచరణను విజయవంతంగా అమలు చేసేందుకు కమిటీలు సమన్వయంతో, శక్తివంతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

**వరంగల్ సదస్సుకు తరలిరావాలి**

సెప్టెంబర్ 9న వరంగల్‌లో నిర్వహించనున్న ఎంఆర్‌పీఎస్, ఎంఎస్పీ మండల కమిటీల జాతీయ సదస్సుకు నూతనంగా ఎన్నికైన కమిటీలతో పెద్దఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని శివశంకర్ మాదిగ పిలుపునిచ్చారు.

**నూతన కమిటీలు**

మండల కమిటీ: ఉపాధ్యక్షులుగా కటికే కృష్ణ, విజయ్‌కుమార్, ప్రవీణ్, అధికార ప్రతినిధిగా వెంకట్‌స్వామి, ప్రధాన కార్యదర్శులుగా యాదయ్య, రాజేందర్, కార్యదర్శులుగా మనోహర్, బిక్షపతి, నర్సింలు, మహేందర్ ఎన్నికయ్యారు.
మున్సిపల్ టౌన్ కమిటీ ఉపాధ్యక్షులుగా జి.నాగేష్, టి.చందు, జి.వెంకటేష్, అధికార ప్రతినిధిగా జి.నరేష్, ప్రధాన కార్యదర్శులుగా జి.శాంతికుమార్, జి.మహేందర్, కార్యదర్శులుగా సి.బాలకృష్ణ, సిహెచ్.వెంకట్, మహేందర్, రాములు, కోశాధికారిగా సిహెచ్.మహేందర్ ఎన్నికయ్యారు.
కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు ఊరెంట ప్రవీణ్ మాదిగ, మొయినాబాద్ మండల మాజీ అధ్యక్షుడు కొండగారి మహేందర్, చిన్నంకి శ్రీనివాస్, కొజ్జంకి ప్రసాద్, సీనియర్ నాయకులు మల్లేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పూరి గుడిసెలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

**తలకొండపల్లి మండలాన్ని అభివృద్ధి పథకంలో తీసుకెళ్తాం**
**కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**తలకొండపల్లి,ఆగస్టు 31 (ప్రజాజ్యోతి)** పూరి గుడిసెలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.సోమవారం తలకొండపల్లి మండలంలోని జూలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు.అనంతరం జూలపల్లి నుండి చంద్రదన వరకు రూ.2 కోట్ల40 లక్షల రూపాయలతో మంజూరైన బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు.అనంతరం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...పూరి గుడిసెలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు.గత పాలకుల నిర్లక్ష్యం వల్ల తలకొండపల్లిని సర్వనాశనం చేయడానికి ప్రయత్నం చేశారని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం తలకొండపల్లికి రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటుకు శ్రీకారం చుడుతూ కులమత బేధాభిప్రాయాలు లేకుండా అందరికీ ఒకే విద్య అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.జూలపల్లి నుండి చంద్రధన వరకు మంజూరైన 3.కిలోమీటర్ల రహదారికి రు.2 కోట్ల 40 లక్షలు అలాగే చుక్కగుట్ట తండా నుండి జూలపల్లి వరకు రూ.1కోటి 10లక్షలతో మంజూరైన బిటి రోడ్లను త్వరిగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు.గత పాలకుల వల్ల తలకొండపల్లి మండల అభివృద్ధి అంధకారంలో ఉందని వారు అన్నారు.జూలపల్లి గ్రామానికి ఇటీవల హెచ్ఎండిఏ కింద రూ.25 లక్షలతో సీసీ రోడ్ల పనులు మంజూరు చేశామని గుర్తు చేశారు.

**ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం**

నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.గత పదేళ్ల పాలనలో రంగారెడ్డి జిల్లాలోని తలకొండపల్లి,ఆమనగల్,కడ్తాల్ మాడ్గుల్ మండలాలలోని ఏ గ్రామంలోనూ ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వలేదని ధ్వజమెత్తారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా కల్వకుర్తి నియోజకవర్గానికి రెండు విడతల్లో కలిపి 5,608 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లతో పేదల ప్రజలందరూ ఆనందంగా ఉన్నారని ఆయన తెలిపారు

**విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం**

తలకొండపల్లి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు విద్యాపరంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.నిరుపేద కుటుంబాల విద్యార్థుల కోసం కులమతాలకు అతీతంగా ప్రాంత భేదాభిప్రాయాలు తేడా లేకుండా తలకొండపల్లి మండలానికి రూ.200 కోట్లతో సమీకృత పాఠశాల (ఇంటిగ్రేటెడ్ స్కూల్) నిర్మాణం చేపడుతున్నామని,వెల్జాల్ లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ప్రారంభించామని పేర్కొన్నారు.

**గత పాలకుల నిర్లక్ష్యంతోనే అభివృద్ధి కుంటుపడింది**

ఖానాపూర్ శివారులోని ప్రభుత్వ భూమిని చెత్త డంపింగ్ యార్డుకు,కబురుస్థానకు కేటాయించి జీవోలు విడుదల చేయించి తలకొండపల్లిని అంధకారంలో నెట్టు వేయడానికి గత పాలకులు అనేక ప్రయత్నాలు చేశారని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు.ఆ ప్రయత్నాలన్నీ ప్రజలతో కలిసి తిప్పి కొట్టి తలకొండపల్లిని అభివృద్ధి పథకంలో తీసుకపోవడానికి ప్రస్తుత ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఆ ప్రాంతంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల పేద ప్రజల కోసం నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు..



**తెలంగాణ పబ్లిక్ పాఠశాల విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం ఏర్పాటు**

రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థకు పెద్దపీట వేస్తూ తలకొండపల్లి మండలంలోని పెల్జాల గ్రామానికి తెలంగాణ పబ్లిక్ పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగి ందని ఎమ్మెల్యే తెలిపారు.పాఠశాలకు వచ్చే విద్యార్థుల పరిస్థితులను గమనించి నాయకుల కోరిక మేరకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

**అధికారుల గైర్హాజరుపై ఆగ్రహం**

తాను ముఖ్య అతిథిగా హాజరైన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధిత శాఖల అధికారులు హాజరుకాకపోవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజలకు సంబంధించిన కార్యక్రమాల్లో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.అధికారులు నిర్లక్ష్యంగా వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు సమయపాలన పాటిస్తూ ప్రజలతో మమేకమై ఉండాలని ఆయన తెలిపారు.

**కాంగ్రెస్ 1000 రోజుల ప్రజా పాలనపై వివరణ ఇస్తాం**

బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం 1000రోజుల్లో చెయ్యని పనులపై ప్రజలకు వివరిస్తామని ఏర్పాటు చేస్తున్న సమావేశాలపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన నుండి బీద ప్రజల కోసం కల్వకుర్తి నియోజకవర్గానికి 5608 ఇండ్లు కేటాయించి నిరుపేదల సొంతింటి కల నెరవేర్చి ప్రజలకు అంకితం చేస్తున్నామని ఇది ప్రత్యక్ష సాక్ష్యం అని ఎమ్మెల్యే అన్నారు.దేశంలో ఎక్కడా లేని నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇచ్చి ప్రతి వ్యక్తికి ఆరు కిలోల సన్నబియ్యం ఇచ్చి ఆదుకుంటుందని గుర్తు చేశారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్,ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు భగవాన్ రెడ్డి,ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ,పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాస్,ఏఈ పరమేష్,మాజీ సర్పంచ్లు జైపాల్ రెడ్డి,పయ్యావుల రమేష్ యాదవ్,జూలపల్లి ఉప సర్పంచ్ శ్రీశైలం గౌడ్,నాయకులు ఇంద్రకంటి రాఘవేందర్ గౌడ్,శ్రీరాములు,రాజు నాయక్,మహేష్, జగదీష్,సంజీవ, సాయి,శేఖర్ రెడ్డి,జుట్టు తిరుపతయ్య, అజీజ్, జనార్ధన్ రెడ్డి, చెన్నకేశవులు, అంబాజీ,బండి రఘుపతి, వార్డు సభ్యులు జగదీష్ గౌడ్,లాస్కర్, అల్లాజీగౌడ్,సుమిత్ర, శోభ,అధికారులు, నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాపై బీఎల్‌ఏలకు అవగాహన

**ప్రతి ఒక్కరి ఓటు నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలి: జయకుమార్**



**బోయిన్‌పల్లి, ఆగస్టు 31(ప్రజా జ్యోతి):**న్యూ బోయిన్‌పల్లి చిన్నతోకట్టలోని ఎం.ఆర్. గార్డెన్స్‌లో ఎస్‌ఐఆర్ రెండో దశలో భాగంగా సోమవారం ఒకటో వార్డు బీఎల్‌ఏలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ జయకుమార్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్‌ఐఆర్‌లో భాగంగా జారీ చేసిన నోటీసులు, మ్యాపింగ్, ఇతర అంశాలపై బీఎల్‌ఏలను అడిగి తెలుసుకున్నారు.జయకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఓటు జాబితాలో నమోదయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నోటీసులు జారీ అయిన ఓటర్లకు అవగాహన కల్పించి, అవసరమైన ధ్రువీకరణ పత్రాలను జత చేయించడంతో పాటు తప్పులు, మార్పులు ఉంటే సరిచేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్, వార్డు అధ్యక్షుడు మారుతి గౌడ్, సదానంద్, బలవంత్‌రెడ్డి, హరికృష్ణ, మహిళా అధ్యక్షురాలు గోమతి, వరదరాణి, ఫర్హానా, రాజు, వరప్రసాద్ తదితర బీఎల్‌ఏలు పాల్గొన్నారు.

# సమానత్వం కోసం ఉద్యమించాలి

**ఎంఎస్పీ నూతన నిర్మాణంలో భాగంగా మన్సురాబాద్ డివిజన్ అధ్యక్షుడి నియామకం**




**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 31(ప్రజాజ్యోతి)** సమాజంలో కొనసాగుతున్న రాజకీయ,సామాజిక అసమానతలపై పోరాటం చేసి సమానత్వాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్పీ) మాజీ ఎల్బీనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి బత్తిన సుధాకర్ మాదిగ పిలుపునిచ్చారు. ఎంఎస్పీ నూతన నిర్మాణంలో భాగంగా మన్సురాబాద్ డివిజన్‌కు నూతన అధ్యక్షుడిని నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు.ఎంఎస్పీ ప్రధాన కార్యదర్శి మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నర్రా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు భీంరాజు, ప్రధాన కార్యదర్శి గోపీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బత్తిన సుధాకర్ మాదిగ మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం సాధించే దిశగా ఎంఎస్పీ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కాశీ మాదిగ, సీనియర్ నాయకులు క్రాంతికుమార్, గ్యారా యాదయ్య మాదిగ, ఏసు మాదిగ, దూది దుర్గ, గిరి, మణికంఠ, దేవా, యల్లయ్య, రాములు, దేవేందర్, సందీప్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంకేపల్లిలో వైభావంగా పుట్టినరోజు వేడుక



**శంకర్ పల్లి ఆగస్టు 31( ప్రజా జ్యోతి )**శంకర్ పల్లి మండల పరిధిలోని సంకేపల్లి గ్రామంలో మల్లారెడ్డి గూడెం కృష్ణ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం చైతన్య యువజన సంగం అధ్యక్షుడు శివాగోని శ్రీశైలం శాలువా తో సన్మానించి కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ సంకేపల్లి గ్రామ అధ్యక్షుడు మంగళి వెంకటేష్, సమన్వయ ఫోరం అధ్యక్షుడు మల్లారెడ్డిగూడెం చంద్రశేఖర్,గ్రామ యువకులు రమేష్,నాగేష్,మల్లేష్,మహేందర్,మౌనేష్,కృష్ణ,రమేష్, చింటూ,పరమేష్ నాని, మహేష్, ప్రదీప్, తిరుపతి,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం జిల్లా రెవెన్యూ అధికారి మాలతి.



**ఉప్పల్,ఆగస్టు31, ప్రజాజ్యోతి :** ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం జిల్లా రెవెన్యూ అధికారి మాలతి మాట్లాడుతూ, ప్రజావాణిలో సమర్పించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, చట్టపరిధి లో త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజల ఫిర్యాదుల పట్ల అధికారులు బాధ్యతా యుతంగా వ్యవహరించాలని సూచించారు.సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ సముదాయం ( ఐ డి ఓ సి ) సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి,జిల్లా న్యాయ అధికారి హాజరై, ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారం కోసం పంపుతున్నట్లు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 86 దరఖాస్తులు అందాయన్నారు.ఈ కార్యక్రమం లో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల నిర్వహణపై సమన్వయ సమావేశం

ఎల్ బి నగర్ జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 31(ప్రజాజ్యోతి)** గణేష్ ఉత్సవాలు--2026ను ప్రశాంతంగా, సురక్షితంగా,ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేపడుతున్నారు. నాగోలులోని పీఎంఆర్ కన్వెన్షన్‌లో గణేష్ ఉత్సవాల నిర్వహణపై సమన్వయ సమావేశం నిర్వహించారు.సమావేశంలో ట్రాఫిక్, శాంతిభద్రతలు, హైడ్రా, డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసెస్ (డీఆర్ఎఫ్) తదితర శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాలు,ట్రాఫిక్ నియంత్రణ, భద్రత తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో మాట్లాడుతూ మండపాల వద్ద భద్రతా ప్రమాణాలను పాటించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులు సూచించారు. ఊరేగింపు మార్గాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవడం, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయడం వంటి అంశాలపై దృష్టి సారించారు.గణేష్ ఉత్సవ కమిటీలు, పోలీసు, జీహెచ్ఎంసీతో పాటు ఇతర ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తే ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించవచ్చని అధికారులు పేర్కొన్నారు. భక్తుల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రశాంత వాతావరణం ప్రధాన లక్ష్యంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.

# మోడల్ మార్కెట్ కోసం 5వ రోజు ప్రజా ఉద్యమం



**అల్వాల్, ఆగస్టు 31 ప్రజా జ్యోతి** కౌకూర్ మోడల్ మార్కెట్ భవనాన్ని ఎక్సైజ్ శాఖకు కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ, భవనాన్ని పూర్తిగా ప్రజా ప్రయోజనాలకే వినియోగించాలనే డిమాండ్‌తో చేపట్టిన ప్రజా ఉద్యమం సోమవారం ఐదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానికులు, ప్రజా సంఘాల ప్రతినిధులు నిరసన కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక సేవకులు తుడిమెళ్ల మల్లికార్జున్ మాట్లాడుతూ.. కౌకూర్ నడిబొడ్డున ఉన్న మోడల్ మార్కెట్ భవనం ప్రజల ఆస్తి అని అన్నారు. ఈ భవనాన్ని ఎక్సైజ్ కార్యాలయానికి కేటాయించకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా వార్డు కార్యాలయం, పల్లె దవాఖాన, గ్రంథాలయం, వ్యాయామశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కౌకూర్ ప్రజల ఆస్తిని కాపాడుకునేందుకు తమకు తెలుసని, రోజురోజుకూ ఉద్యమానికి ప్రజల నుంచి మరింత మద్దతు లభిస్తోందని మల్లికార్జున్ తెలిపారు. యువతకు వ్యాయామశాల, విద్యార్థులకు గ్రంథాలయం, ప్రజలకు పల్లె దవాఖాన, స్థానిక పరిపాలన కోసం వార్డు కార్యాలయం ఎంతో అవసరమన్నారు. మోడల్ మార్కెట్ భవనాన్ని ప్రజా ప్రయోజనాలకు వినియోగించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అర్కలగూడెం సతీ రెడ్డి, సమల మాధవ రెడ్డి, తవిటి వేణు గౌడ్, గోమారం ప్రభాకర్ రెడ్డి, మేట్టు బల్వంత్ రెడ్డి, విజయ్ ముదిరాజ్, ఎస్. శంకర్, తివారి, అబ్దుల్ సలాం, నవీన్ కుమార్, చందు, నక్క శివ, మనీష్, లక్ష్మణ్, మహేందర్, వేణు, రమేష్ తదితరులతో పాటు మహిళలు సదా లక్ష్మీ, తులసి, భవాని, బ్రహ్మమ్మ, భార్గవి, ప్రియాంక, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో స్థానిక సమస్యలు పరిష్కరించాలి

సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ

పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య

బిటి రోడ్డు వేయాలని ఎంపీడీవో ఆఫీసుకు పాదయాత్ర

ప్రజావాణిలో ధర్నా నిరసన వ్యక్తం చేసిన సిపిఎం శ్రేణులు

ఎంపీడీవోకు వినతి అందజేసిన నాయకులు ప్రజలు ˘రిష్కరించకుంటే మరోమారు ముట్టడి తప్పదు





**యాచారం, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):** గ్రామాల్లో మెరుగైన వసతుల కల్పన లేకపోవడంతో వసతుల కోసం ప్రజలు పాదయాత్ర బాట పట్టడం ప్రభుత్వానికి సిగ్గుచేటు అని సిపిఎం నాయకులు విమర్శించారు. ధర్మన్నగూడ నుంచి పెద్దతుండ్ల వరకు బీటీ రోడ్డు వేయాలని కోరుతూ ధర్మన్నగూడ నుంచి యాచారం ఎంపీడీవో ఆఫీస్ వరకు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు ప్రజలు పాదయాత్ర చేసి ధర్నాతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ప్రజావాణిలో ఎంపీడీవో రాధా రాణికి వినతి అందజేశారు. అనంతరం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య మాట్లాడారు. ధర్మన్నగూడ నుంచి పెద్దతుండ్ల వరకు కంకర తేలిన రోడ్డుతో బీటీ రోడ్డు లేక ప్రయాణికులు నిత్యం అవస్థకు లోనవుతున్నారని చెప్పారు. వెంటనే నిధులు కేటాయించి సత్వరమే బీటీ రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. సింగారం నంది వనపర్తి కురుమిద్ద తాడిపర్తిలో ఏళ్లుగా కౌలు రైతులు భూములు సేద్యం చేసుకొని జీవిస్తున్నారని దాదాపు 1400 ఎకరాల దేవాదాయ భూములకు కౌలు రైతుల పేరున పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫార్మాసిటీ నిషేధిత జాబితాలో ఉన్న రైతుల పేర్లు ఆన్లైన్లో నమోదు చేసి రైతులకు అన్ని హక్కులు కల్పించాలన్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా కృష్ణ వాటర్ సరఫరా చేపట్టాలన్నారు. మంతన్ గౌరెల్లిలో స్మశాన వాటిక భూమిని సర్పంచ్ కబ్జా చేసుకున్నారని సర్వే చేసి హద్దురాళ్లతో భూమిని కాపాడాలన్నారు. సమస్యల్ని పరిష్కరించకపోతే ప్రజల్ని చైతన్యం చేసిన మరో మారు ఎంపీడీవో తహసిల్దార్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ధర్నాలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ చందు నాయక్, ఆలంపల్లి జంగయ్య, మండల కమిటీ సభ్యులు వెంకటయ్య, బాలరాజ్, మాజీ వైస్ ఎంపిపి శ్రీమన్నారాయణ, మాజీ సర్పంచ్ భాషయ్య తదితరులు ఉన్నారు.

# క్రీడలతో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం

. అండర్-19 కళాశాలల 70వ క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే శ్రీగణేష్





**బోయిన్ పల్లి, ఆగస్టు 31.(ప్రజా జ్యోతి):** క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు.హైదరాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జింఖానా మైదానంలో నిర్వహిస్తున్న అండర్-19 కళాశాలల 70వ క్రీడా పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 16 నుంచి 19 ఏళ్ల వయసు యువతకు ఎంతో కీలకమని, చదువుతో పాటు క్రీడల్లోనూ ఆసక్తి చూపాలని సూచించారు.చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడల ద్వారా తమ శక్తి సామర్థ్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.క్రీడలు విద్యార్థుల్లో ఏకాగ్రత, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయని తెలిపారు. క్రీడా సర్టిఫికెట్లు ఉన్నత విద్య ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటాకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.కంటోన్మెంట్ నియోజకవర్గంలోని యువత, క్రీడాకారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంతో పాటు మైదానాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని శ్రీగణేష్ హామీ ఇచ్చారు.విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని హైదరాబాద్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ఆత్మీయతకు ప్రతీక.. రాఖీ బంధం

చేవెళ్ల ఆర్డిఓ తహసీల్దార్‌కు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీస్ సభ్యులు

సోదరభావం, సేవా స్ఫూర్తిని చాటిన రాఖీ వేడుకలు



**చేవెళ్ల ఆగస్టు 31(ప్రజా జ్యోతి):** రాఖీ పౌర్ణమి సందర్భంగా అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో చేవెళ్లలో రాఖీ వేడుకలను ఆత్మీయంగా నిర్వహించారు. బ్రహ్మకుమారీస్ సభ్యులు చేవెళ్ల ఆర్డిఓ పార్థసింహారెడ్డి తహసీల్దార్ కృష్ణయ్య ను కలిసి రాఖీ కట్టి సోదరభావాన్ని చాటారు. అనంతరం ఆర్డిఓ తహసీల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారీస్ చేవెళ్ల ఇన్చార్జి దేవి, శశికళ మాట్లాడుతూ.. రాఖీ పండుగ కేవలం రాఖీ కట్టుకునే వేడుక మాత్రమే కాదని, పరస్పర ప్రేమ, ఆత్మీయత, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ప్రేమ, శాంతి, సోదరభావంతో మెలగాలని ఆకాంక్షించారు. కుటుంబ బంధాలతో పాటు సమాజంలో మానవతా విలువలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్డిఓ తహసీల్దార్ మాట్లాడుతూ.. రాఖీ పౌర్ణమి సందర్భంగా బ్రహ్మకుమారీస్ సభ్యులు రాఖీ కట్టడం ఆనందంగా ఉందన్నారు. రాఖీ బంధం పరస్పర గౌరవం, ఆత్మీయతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సోదరభావం పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ సభ్యులు, భాగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఎల్ఓల పెండింగ్ జీతాలు చెల్లించాలి

డిప్యూటీ కమిషనర్‌ను కోరిన ముద్దం నర్సింహ యాదవ్





**బోయిన్‌పల్లి, ఆగస్టు 31(ప్రజా జ్యోతి):** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోయిన్‌పల్లి సర్కిల్, ఓల్డ్ బోయిన్‌పల్లి, హస్మత్‌పేట్ డివిజన్ల బీఎల్ఓలు ఎదుర్కొంటున్న సమస్యలపై ముద్దం నర్సింహ యాదవ్ వారితో చర్చించారు. అనంతరం వార్డు కార్యాలయంలో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ డాకు నాయక్‌తో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా బీఎల్ఓలకు గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని డిప్యూటీ కమిషనర్‌ను ముద్దం నర్సింహ యాదవ్ కోరారు.ప్రజలకు, ఎన్నికల సంబంధిత విధుల్లో బీఎల్ఓలు కీలక సేవలు అందిస్తున్నందున వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.బీఎల్ఓల పెండింగ్ జీతాల చెల్లింపుతో పాటు సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

# విశేష స్పందనతో ముగిసిన 17వ మిలాద్ రక్తదాన శిబిరం



**ఖైరతాబాద్,ఆగస్టు31(ప్రజాజ్యోతి) :** మిలాద్ మెగా స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన 17వ మిలాద్ రక్తదాన శిబిరం నగరవ్యాప్తంగా వచ్చిన రక్తదాతల విశేష స్పందనతో విజయవంతంగా ముగిసిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 500 యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించాలనే లక్ష్యంతో శిబిరాన్ని ప్రారంభించగా, ప్రధాన శిబిరంలోనే 400 యూనిట్ల రక్తం సేకరించబడింది. మరోవైపు సమాంతరంగా నిర్వహించిన ఇతర శిబిరాల ద్వారా అదనంగా 141 మరియు 114 యూనిట్లు సమకూరాయని అన్నారు. దీనితో ఒకే రోజులో మొత్తం కలిపి ఏకంగా 655 యూనిట్ల రక్తాన్ని దాతలు విరాళంగా అందించారు. శిబిరంలో సేకరించిన రక్తాన్ని తలసేమియా రోగులకు ఉపయోగిస్తున్నారని తెలుపారు. ఈ రక్తదాన శిబిరానికి టీఎస్‌సీఎస్ ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్, సీఈఓ మరియు సెక్రటరీ డాక్టర్ సుమన్ జైన్, టీఎస్‌సీఎస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి రత్నవల్లి కొత్తపల్లి, జాయింట్ సెక్రటరీ అలీమ్ బేగ్, జాయింట్ సెక్రటరీలు మహమ్మద్ అమీన్, శివ్ రతన్ మరియు టీఎస్‌సీఎస్‌కు చెందిన దుర్గాదేవి హాజరయ్యారని అన్నారు. ఈ ఏడాది సేకరించిన రక్తం అంచనాలను మించి నమోదు కావడంతో, ఈ ప్రాంతంలోనే అత్యంత ముఖ్యమైన స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమాలలో ఒకటిగా ఈ శిబిరం తన ప్రత్యేకతను మరోసారి నిరూపించుకుందని పేర్కొన్నారు.

# నూతన లోగో ఆవిష్కరించిన సీఎంసి అధికారులు

పర్యావరణం.. జల సంరక్షణకు ప్రతీకగా రూపకల్పన

**శేరిలింగంపల్లి,ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) నూతన లోగోను అధికారులు విడుదల చేశారు. ఆధునిక రూపకల్పనతో పాటు పర్యావరణ పరిరక్షణ, జల సంరక్షణ, ప్రజా సంక్షేమాన్ని ప్రతిబింబించేలా ఈ లోగోను రూపొందించారు. నీలం, ఆకుపచ్చ రంగుల సమ్మేళనంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన లోగోలో 'సీఎంసీ' అక్షరాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.లోగో మధ్యభాగంలో హృదయాకారంలో నీటి బొట్టును ఏర్పాటు చేయడం ద్వారా నీటి సంరక్షణకు ప్రాధాన్యాన్ని చాటారు. దాని పైభాగంలో మూడు ఆకులను పొందుపరచి పచ్చదనం, పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా రూపొందించారు. లోగో దిగువన ఆకుపచ్చ రంగు బ్యాండ్‌పై 'సైబరాబాద్', దాని కింద 'మున్సిపల్ కార్పొరేషన్' అనే పేరును పొందుపరిచారు.సైబరాబాద్ ప్రాంతంలో సరికొత్త అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, జల వనరుల సంరక్షణతో పాటు సుస్థిర పాలనకు ప్రాధాన్యం ఇవ్వాలనే లక్ష్యాలను ప్రతిబింబించేలా నూతన లోగోను రూపొందించినట్లు అధికారులు తెలిపారు. సీఎంసీ భవిష్యత్ కార్యాచరణకు ఈ లోగో ఒక ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తుందని వారు తెలిపారు.

CMC CYBERABAD MUNICIPAL CORPORATION

# ట్రాఫిక్ పోలీసులు ఎక్కడ

ప్రజలే.. ట్రాఫిక్ పోలీసులు!

ఇంద్రారెడ్డి చౌరస్తాలో వాహనాల రద్దీ.. ప్రయాణికుల అవస్థలు



**చేవెళ్ల ఆగస్టు 31(ప్రజా జ్యోతి):** ట్రాఫిక్ నియంత్రించాల్సిన పోలీసులు కనిపించకపోవడంతో సామాన్యులే ట్రాఫిక్ విధులు చేపట్టాల్సిన పరిస్థితి చేవెళ్లలో నెలకొంది. రోజు ఉదయం, సాయంత్రం ఇంద్రారెడ్డి చౌరస్తాలో భారీగా వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూడలిలో ట్రాఫిక్ పోలీసులు అందుబాటులో లేకపోవడంతో స్థానికులు స్వచ్ఛందంగా రోడ్డుపైకి వచ్చి వాహనాలను క్రమబద్ధీకరించారు.ఇంద్రారెడ్డి చౌరస్తాలో ప్రతిరోజూ ఇదే పరిస్థితి నెలకొంటోందని ప్రయాణికులు, స్థానికులు వాపోతున్నారు. రద్దీ సమయాల్లో ట్రాఫిక్ పోలీసులు కూడలి వద్ద విధులు నిర్వహిస్తూ వాహనదారులకు మార్గనిర్దేశం చేయాలని కోరుతున్నారు. వాహనాల రద్దీని నియంత్రించకపోవడంతో తరచూ ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు.

**కెమెరాలపై ఉన్న శ్రద్ధ.. ట్రాఫిక్ నియంత్రణపై ఏదీ?**

రోడ్డు కూడళ్ల వద్ద భారీ కెమెరాలు ఏర్పాటు చేసి కార్యాలయంలో కూర్చొని ఫొటోలు తీసి చాలాన్లు విధించడంపై చూపుతున్న శ్రద్ధ.. వాహనాల రద్దీని నియంత్రించడంపై కూడా చూపించాలని ప్రజలు కోరుతున్నారు. జరిమానాలు విధించడం కంటే ముందుగా రద్దీని క్రమబద్ధీకరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని పేర్కొంటున్నారు. ఇంద్రారెడ్డి చౌరస్తాలో ప్రతిరోజూ రద్దీని దృష్టిలో పెట్టుకుని ట్రాఫిక్ పోలీసులు నిరంతరం విధులు నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# టీజీహెచ్‌ఈ-టీజేహెచ్‌ఈకి అంతర్జాతీయ గుర్తింపు



**హైదరాబాద్, ఆగస్ట్ 31 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ఉన్నత విద్యామండలి(టీజీహెచ్‌ఈ) ప్రచురిస్తున్న తెలంగాణ జర్నల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్(టీజేహెచ్‌ఈ)కు ప్రింట్ ఐఎస్ఎస్ఎన్ 3139 292ఎక్స్ లభించిందని తెలంగాణ ఉన్నత విద్యామండలి(టీజేహెచ్‌ఈ) చైర్మన్, తెలంగాణ జర్నల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్(టీజీహెచ్‌ఈ) సంపాదకులు-ఇన్-చీఫ్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే ఈ-ఐఎస్ఎస్ఎన్ 3108 0693 ఉండగా, ఐఎస్ఎస్ఎన్ ఇంటర్నేషనల్ సెంటర్ ప్రింట్ ఐఎస్ఎస్ఎన్ ను ధృవీకరించిందని తెలిపారు. దీంతో టీజీహెచ్‌ఈ ప్రింట్, ఆన్‌లైన్ సంచికలు అంతర్జాతీయ ఐఎస్ఎస్ఎన్ నెట్‌వర్క్‌లో నమోదైనట్లు చెప్పారు. అంతర్జాతీయ పీర్-రివ్యూడ్ ద్వైవార్షిక జర్నల్‌గా టీజేహెచ్‌ఈ ఏడాదిన్నరగా ప్రచురితం అవుతోందని తెలిపారు.

# కాలుష్య రహిత ఇంధన కార్యాచరణ వేగం పెంచాలి

**'బీఆర్‌ఈ సమ్మిట్-2026' రోడ్‌షో హైదరాబాద్ చేరిన నేపథ్యంలో ప్రభుత్వం పిలుపు**

**న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నవంబరు 2 నుంచి 5 వరకు 'భారత పునరుత్పాదక ఇంధన సదస్సు-ప్రదర్శన' (బీఆర్‌ఈ)**

**ఈ సన్నాహకాల్లో భాగంగా కాలుష్య రహిత ఇంధన రంగ భాగస్వాములను ఒక వేదికపైకి తెస్తూ జాతీయ స్థాయిలో మూడోదిగా హైదరాబాద్ రోడ్‌షో**





**హైదరాబాద్, ఆగస్టు 31, 2026**: జాతీయ స్థాయిలో అత్యంత భారీదైనా "భారత పునరుత్పాదక ఇంధన సమ్మిట్ అండ్ ఎక్స్‌పో-2026" (బీఆర్‌ఈ సమ్మిట్)లో భాగంగా తొలి రెండో రోడ్‌షోలను జైపూర్, ముంబయి నగరాల్లో నిర్వహించారు. ఈ ప్రాంతీయ రోడ్‌షోల పరంపర ఉత్తేజాన్ని హైదరాబాద్‌లో కొనసాగిస్తూ ప్రభుత్వ, పారిశ్రామిక, పునరుత్పాదక ఇంధన రంగ ప్రముఖులు ఈ రోజు హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. దేశం 2030 నాటికి 500 గిగావాట్ల శిలాజేతర ఇంధన సామర్థ్యం సాధించాలనే లక్ష్యం దిశగా భారత్ శరవేగంగా పురోగమిస్తున్న తరుణంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర శక్తియుత కాలుష్య రహిత ఇంధనావరణ వ్యవస్థను జాతీయ స్థాయిలో ప్రస్ఫుటం చేసింది. అంతేకాకుండా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల విభిన్న కాలుష్య రహిత ఇంధన సామర్థ్యం, పెట్టుబడి అవకాశాలను కూడా వెల్లడించింది.

పునరుత్పాదక ఇంధన విస్తరణ, సాంకేతికత, తయారీ, పారిశ్రామికాభివృద్ధి, మౌలిక సదుపాయాలు, ఆవిష్కరణలు-పెట్టుబడులు తదితర రంగాల రీత్యా జాతీయ ఇంధన రూపాంతరీకరణలో దక్షిణాదిలోని ఈ మూడు రాష్ట్రాలకూ కీలక, పరస్పర పూరక సామర్థ్యం ఉంది. ప్రగతిశీల విధానాలు, పెరుగుతున్న ఇంధన ప్రాజెక్టుల సంఖ్య, అవకాశాలతో జాతీయ పునరుత్పాదక ఇంధన రంగ వృద్ధిలో తదుపరి దశకు ఈ మూడు రాష్ట్రాలూ శక్తివంచన లేకుండా దోహదం చేయగలవు.

ఈ నేపథ్యంలో నవ్య-పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యాన ఈ రోడ్‌షోను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ప్రభుత్వాల నాయకులు, సస్టెయినబుల్ ప్రాజెక్ట్స్ డెవలపర్స్ అసోసియేషన్, ఇండియన్ సోలార్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్‌ల ప్రతినిధులు ఒకే వేదికపైకి వచ్చారు. అంతర్జాతీయ సౌర కూటమి 9వ సమావేశం, గ్రీన్ హైడ్రోజన్‌పై 4వ అంతర్జాతీయ సదస్సుతోపాటు బీఆర్‌ఈ సమ్మిట్-2026ను నిర్వహిస్తున్నారు. ప్రపంచ అగ్రగాములు, విధాన రూపకర్తలు సహా పారిశ్రామికులు, పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు తదితరులందరూ ఈ సదస్సు ద్వారా ఒకే వేదికపైకి వచ్చారు.

ఈ సందర్భంగా సస్టెయినబుల్ ప్రాజెక్ట్స్ డెవలపర్స్ అసోసియేషన్ పాలక మండలి సభ్యుడు శ్రీ రవివర్మ తొలుత ఆహూతులకు స్వాగతం పలకడంతోపాటు రోడ్‌షో నేపథ్యాన్ని వివరించారు. ఈ మేరకు పారిశ్రామిక సహకార బలోపేతం లక్ష్యంగా వాటాదారుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, బీఆర్‌ఈ సమ్మిట్-2026 వ్యూహాత్మక బృహత్ప్రణాళికను విశదీకరిస్తూ హైదరాబాద్ రోడ్‌షో ఒక సమగ్ర కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇందులో భాగంగా కాలుష్య రహిత ఇంధన రూపాంతరీకరణ వైపు భారత్ ప్రస్థానాన్ని వివరిస్తూ, న్యూఢిల్లీ సమ్మిట్ స్థాయిని ఆవిష్కరిస్తూ- 'ఇండియాస్ రెన్యూవబుల్ ఎనర్జీ జర్నీ', 'బీఆర్‌ఈ సమ్మిట్ అండ్ ఎక్స్‌పో-2026' పేరిట రెండు చిత్రాలను ప్రదర్శించారు. అటుపైన నవ్య-పునరుత్పాదక ఇంధన మంత్రిత్వశాఖ సీనియర్ ప్రతినిధి ఒకరు వివిధ అంశాలను విశదీకరించారు. ఈ మేరకు జాతీయ-అంతర్జాతీయ భాగస్వాముల కోసం వ్యూహాత్మక లక్ష్యాలు, ప్రధానాంశాలు, ప్రతిపాదిత భాగస్వామ్య చట్రం తదితరాల గురించి వివరించారు. అనంతరం 'ఓఈఎం'లు, ప్రాజెక్ట్ డెవలపర్లు, పెట్టుబడిదారులకుగల వ్యాపార అవకాశాలు, వాణిజ్య భాగస్వామ్య నమూనాలపై ఒక ప్రత్యేక గోష్ఠి కూడా నిర్వహించారు. దీంతోపాటు అధికారిక బీఆర్‌ఈ సమ్మిట్ డిజిటల్ పోర్టల్, మొబైల్ అప్లికేషన్‌పై ప్రత్యక్ష ప్రదర్శన-వివరణ కార్యక్రమం కూడా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ నూతన, పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ (ఎన్‌ఆర్‌ఈడీసీఏపీ) వైస్ ఛాన్సలర్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కమలాకర్ బాబు మెరుపు మాట్లాడుతూ... 2029 నాటికి 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని జోడించాలనే లక్ష్యం నిర్దేశించుకున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సమీకృత పరిశుద్ధ ఇంధన విధానం-2024 కింద రాష్ట్రం రూపొందించిన ప్రతిష్ఠాత్మక పరిశుద్ధ ఇంధన రోడ్‌మ్యాప్‌ను ఆయన వివరించారు. పునరుత్పాదక ఇంధనం, నిల్వ, గ్రీన్ హైడ్రోజన్, బయోఫ్యూయల్స్, పరిశుద్ధ ఇంధన తయారీ, పునరుత్పాదక ఇంధన తయారీ జోన్ (ఆర్‌ఈఎమ్‌జెడ్) వంటి ప్రాజెక్టులతో రాష్ట్ర బలమైన పెట్టుబడి ప్రతిపాదననూ ఆయన వివరించారు. ఇవి ఆంధ్రప్రదేశ్‌ను పరిశుద్ధ ఇంధన పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా నిలుపుతాయని శ్రీ కమలాకర్ బాబు తెలిపారు. పరిశుద్ధ ఇంధన అవకాశాలను ప్రదర్శించడానికి, పెట్టుబడిదారులు, పారిశ్రామిక భాగస్వాములతో చర్చలు జరపడం లక్ష్యంగా భారత పునరుత్పాదక ఇంధన సదస్సు, ఎక్స్‌పో-2026లో క్రియాశీల భాగస్వామ్యం కోసం రాష్ట్రం ఆసక్తిగా ఉందనీ ఆయన తెలిపారు.

తమిళనాడు గ్రీన్ ఎనర్జీ కార్పొరేషన్ లిమిటెడ్ డైరెక్టర్ (ఫైనాన్స్) శ్రీమతి బి. రాజేశ్వరి మాట్లాడుతూ... పునరుత్పాదక ఇంధన రంగంలో, ముఖ్యంగా పవన, సౌర విద్యుత్ రంగాల్లో తమిళనాడు సుదీర్ఘకాల నాయకత్వాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో సమీకృత పునరుత్పాదక ఇంధన వ్యవస్థ బలోపేతం కోసం రూపొందించిన ప్రణాళికలను ఆమె వివరించారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తిని అనుసంధానించడంలో, గరిష్ట విద్యుత్ అవసరాలను తీర్చడంలో ఇంధన నిల్వ, పంప్డ్-స్టోరేజ్ ప్రాజెక్టుల ప్రాముఖ్యత పెరుగుతోందని ఆమె స్పష్టం చేశారు. సరళీకృత, ఆన్‌లైన్ ఆమోద ప్రక్రియల ద్వారా పెట్టుబడిదారులకు మరింత అనువైన వాతావరణాన్ని కల్పించడానికి రాష్ట్రం చేస్తున్న ప్రయత్నాలనూ శ్రీమతి రాజేశ్వరి ప్రముఖంగా ప్రస్తావించారు.

తెలంగాణ పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ (టీజీరెడ్కో) వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ముషారఫ్ అలీ ఫరూఖీ మాట్లాడుతూ... పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి, పరిశుద్ధ ఇంధన తయారీ కోసం ప్రోత్సాహకాలను అందించే పరిశుద్ధ, హరిత ఇంధన విధానం-2025 మద్దతుతో తెలంగాణలో పెరుగుతున్న పునరుత్పాదక ఇంధన లక్ష్యాలను ప్రముఖంగా ప్రస్తావించారు. వేగంగా పెరుగుతున్న రాష్ట్ర ఇంధన అవసరాలను పరిశుద్ధ ఇంధనం ద్వారా తీర్చాలనే రాష్ట్ర దార్శనికతనూ ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న అవకాశాలను అన్వేషించాల్సిందిగా పెట్టుబడిదారులు, తయారీదారులు, పరిశ్రమలను ఆహ్వానిస్తూ... భారత పునరుత్పాదక ఇంధన సదస్సు, ఎక్స్‌పో-2026లో క్రియాశీల భాగస్వామ్యానికి తెలంగాణ కట్టుబడి ఉందని శ్రీ ముషారఫ్ అలీ పునరుద్ఘాటించారు.

నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ (ఎంఎన్‌ఆర్‌ఈ) సంయుక్త కార్యదర్శి శ్రీ అనుపమ్ కుమార్ హైదరాబాద్ రోడ్‌షోలో ప్రసంగించారు. భారత పునరుత్పాదక ఇంధన ప్రస్థానం నూతన దశలోకి ప్రవేశించిందని ఆయన పేర్కొన్నారు. శిలాజేతర ఇంధన స్థాపిత సామర్థ్యం 300 గిగావాట్లను దాటిందనీ, 2030 నాటికి 500 గిగావాట్ల ప్రతిష్ఠాత్మక లక్ష్యం దిశగా దేశం పురోగమిస్తోందని శ్రీ అనుపమ్ కుమార్ తెలిపారు. ఈ పరివర్తన తదుపరి దశ కేవలం పునరుత్పాదక విద్యుత్ ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచడానికే పరిమితం కాదన్నారు. ప్రసారం, ఇంధన నిల్వ, తయారీ, గ్రీన్ హైడ్రోజన్, డిజిటల్ టెక్నాలజీలు, ఫ్లెక్సిబుల్ పవర్, డిమాండ్‌ను కలుపుకొని... ఒక సమీకృత, విశ్వసనీయ, సౌకర్యవంతమైన పరిశుద్ధ ఇంధన వ్యవస్థను నిర్మించడంపై ఈ దశ ప్రధానంగా దృష్టి సారిస్తుందని ఆయన స్పష్టం చేశారు. పునరుత్పాదక ఇంధనం ఇకపై కేవలం పర్యావరణ అవసరం మాత్రమే కాదన్నారు. అది భారత ఇంధన భద్రత, ఆర్థిక సామర్థ్యం, పారిశ్రామిక వృద్ధి, సాంకేతిక అభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగ కల్పనకు కేంద్రంగా మారిందని శ్రీ అనుపమ్ కుమార్ పేర్కొన్నారు. సాంకేతికత, ఇంజనీరింగ్, తయారీ, పరిశోధన, వ్యవస్థాపనలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల బలాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ మూడు రాష్ట్రాలు పరిశుద్ధ ఇంధన సాంకేతికతల వినియోగదారులుగా మాత్రమే కాకుండా... భారత ఇంధన పరివర్తనలో ఉత్పత్తిదారులుగా, ఆవిష్కర్తలుగా, పెట్టుబడిదారులుగా, సాంకేతిక భాగస్వాములుగా ఎదిగే అవకాశం ఉందనీ శ్రీ అనుపమ్ కుమార్ తెలిపారు. సౌర విద్యుత్ ఉత్పాదక రంగం, పవర్ ఎలక్ట్రానిక్స్, బ్యాటరీ, ఇతర నిల్వ సాంకేతికతలు, ఎలక్ట్రోలైజర్లు, గ్రీన్ హైడ్రోజన్, దాని ఉత్పన్నాలు, గ్రిడ్ సాంకేతికతలు, డిజిటల్ ఇంధన-నిర్వహణ వ్యవస్థలు, ఏఐ-ఆధారిత అంచనాలు, ఎలక్ట్రిక్ మొబిలిటీ, బయోఎనర్జీ, అధునాతన పదార్థాల వంటి రంగాల్లో పెరుగుతున్న అవకాశాలనూ ఆయన ప్రస్తావించారు. తమ పునరుత్పాదక ఇంధన రోడ్‌మ్యాప్‌లు, పెట్టుబడి అవకాశాలు, గ్రీన్-హైడ్రోజన్, నిల్వ ప్రణాళికలు, పారిశ్రామిక సామర్థ్యాలు, ఆవిష్కరణల వ్యవస్థలను ప్రపంచానికి ప్రదర్శించడానికి భారత పునరుత్పాదక ఇంధన సదస్సు, ఎక్స్‌పో-2026ను వేదికగా ఉపయోగించుకోవాలని మూడు రాష్ట్రాలకూ ఆయన సూచించారు.

# తలకొండపల్లిలో చెలరేగిపోతున్న ఇసుక మాఫియా

**చెన్నారం వాగులో యథేచ్ఛగా ఫిల్టర్ ఇసుక దందా**

**అధికారుల కనుసైగల్లోనే ఇసుక మాఫియా**





**తలకొండపల్లి,ఆగస్టు 31(ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని చెన్నారం గ్రామ సమీప వాగులో ఫిల్టర్ ఇసుక మాఫియా చెలరేగిపోతోంది.గత కొద్ది రోజులుగా యథేచ్ఛగా వాగులోకి జేసీబీలను దింపి అక్రమంగా ఫిల్టర్ ఇసుకను తోడేస్తున్నారు.రోజూ సాయంత్రం అయ్యేసరికి వాగు వద్దకు చేరుకునే ఇసుక మాఫియా,అర్ధరాత్రి వరకు ట్రాక్టర్లు,లారీలతో ఇసుకను తరలిస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నారు.ఒక్క ట్రాక్టర్ ఇసుకను రూ.4 వేల నుండి రూ.5 వేల వరకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది.వాగులో లోతుగా తవ్వకాలు అలాగే కృత్రిమ ఇసుకను తయారు చేస్తూ భూగర్భ జలమట్టం పడిపోయి,రైతుల బోర్లు ఎండిపోతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.పర్యావరణానికి కూడా తీవ్ర నష్టం వాటిల్లుతోందని తెలుస్తోంది.ఇంత జరుగుతున్నా రెవెన్యూ,మైనింగ్ అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని,ఇసుక మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు..

**అధికారుల తీరుపై అనుమానాలు?**

ప్రతిరోజూ కళ్ల ముందే లారీలు తిరుగుతున్నా రెవెన్యూ,మైనింగ్,పోలీస్ యంత్రాంగం కేవలం తూతూ మంత్రంగా చర్యలకే పరిమితమవుతుండటం గమనార్హం.గత వారంరోజుల క్రితం కందుకూర్ ఆర్డీఓ నుండి అధికారులకు ఇసుక మాఫియా తలకొండపల్లిలో చెలరేగిపోతున్నట్లు వాటిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు లేఖ రాసిన కథనాన్ని ప్రజాజ్యోతి ప్రచురించిన పట్టించుకోవడంలేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.కృత్రిమ ఇసుకను తయారుచేసి రహస్య ప్రాంతాలను అడ్డాలుగా మార్చుకుని అక్కడ ఇసుకను డంప్ చేస్తున్నారు.డంప్ చేసిన ఇసుకని రాత్రి,వేకువ జామున లోడ్ చేసుకుని వెళ్తున్నారు.సహజ సంపదని వాగు నుంచి ఇష్టానుసారంగా తరలిస్తూన్నారు.ఇకనైనా రెవెన్యూ శాఖ దృష్టి సారించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

**అధికారుల అండతో ఇసుక మాఫియా రెచ్చిపోతోంది?**

అధికారుల అండదండలతో ఇసుక మాఫియా,దళారులు రెచ్చిపోతున్నారు.నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారుల తీరుతో అక్రమార్కులు ఇష్టారాజ్యంగా మట్టిని,ఇసుకను అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆపోతున్నారు.ఒకరిని చూసి మరొకరు పుట్టుకొస్తుండటంతో ఇసుక మాఫియా రోజురోజుకూ పెరిగిపోతోంది.ఇదేంటని ప్రజలు ప్రశ్నిస్తే ఏదో ఒక సాకు చెప్పి తప్పించుకుంటున్నారు.

**పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఇసుక డంపులు**

మండలంలో ఇసుక డంపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. పర్మిషన్ ఎలా ఇస్తున్నారు అనే వైనం కనపడడం లేదు.ఈ ఇసుక డంపులో కృత్రిమ ఇసుకను సైతం కలుపుతూ ప్రజలకు అమ్మి సొమ్ము చేస్తున్నట్లు ప్రజలు వాపోతున్నారు.మండలంలోని ప్రధాన రోడ్ల పక్కన,ఖాళీ స్థలాల్లో డంపులుగా నిల్వ చేస్తున్నారు.ప్రతి ఒక్కరికి పర్మిషన్లు ఉన్నాయంటూ నడుపుకుంటున్న వైనం కనిపిస్తుంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ ఇసుక డంపులపై దాడులు నిర్వహించి,అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## గణేష్ ఉత్సవాలు -2026 భద్రత సమన్వయ సమావేశం



**ఉప్పల్ ఆగస్టు 31 ప్రజాజ్యోతి** నాగోల్‌లో జరిగిన సమన్వయ సమావేశానికి మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ (సీపీ ) బి. సుమతి ( ఐపీఎస్ ) అధ్యక్షత వహించారు. గణేష్ ఉత్సవ వేడుకలు ప్రశాంతంగా సాగేలా విగ్రహ నిమజ్జన ఏర్పాట్లు సజావుగా జరిగేలా చూసేందుకు ఉద్దేశించిన ఈ సమావేశంలో హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్ ( ఐపీఎస్), ఇతర పోలీసు అధికారులు, పౌర యంత్రాంగం గణేష్ ఉత్సవ నిర్వాహకులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ట్రాఫిక్ నిర్వహణ, ఊరేగింపు మార్గాలు, జనసందోహ నియంత్రణ, అత్యవసర సేవల రాకపోకలకు మార్గం ప్రజల భద్రత వంటి అంశాలపై చర్చించారు; అలాగే, నిర్దేశించినమార్గదర్శకాలన్నింటినీ తప్పక పాటించాలని నిర్వాహకులకు సూచించారు. అందరికీ ఈ వేడుకలు ఆనందదాయకంగా, ప్రశాంతంగా సురక్షితంగా సాగాలి.

## కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీల అమలులో విఫలం

**1000 రోజులు అవుతున్నా హామీలు నెరవేర్చలేదు**

**రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి**



**మొయినాబాద్ : ఆగస్టు 31 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నప్పటికీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి ఆరోపించారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అంజనీ దేవి గార్డెన్‌లో సోమవారం ఉదయం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో వాటి అమలు ఆశించిన స్థాయిలో లేదని అనంతరెడ్డి విమర్శించారు. రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు, పేదలు ప్రభుత్వ హామీల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను ఆకట్టుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఒక్కో హామీ అమలులో జాప్యం చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రజలకు స్పష్టంగా వివరించి, వాటి అమలు కోసం ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పోలిస్తే ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న ప్రయోజనాలు తక్కువగా ఉన్నాయని అనంతరెడ్డి పేర్కొన్నారు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మరింత విస్తృతంగా పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కొంపల్లి అనంతరెడ్డి, నరోత్తం రెడ్డి, ముదిగొండ శ్రీహరి యాదవ్ ,సుధాకర్ యాదవ్, ముదిగొండ రవి యాదవ్, కౌన్సిలర్ శ్రీధర్ , కొత్త మాణిక్ రెడ్డి, నరసింహ గౌడ్, చదువు రామచందర్,కొంతం నాగేశ్వర్ రెడ్డి, పరమేష్, కుమ్మరి రాము, పెండ్యాల శ్రీనివాస్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కరాటే పోటీల్లో సత్తా చాటిన ది మాస్టర్ మైండ్ స్కూల్ విద్యార్థులు



**తలకొండపల్లి,ఆగస్టు 31 (ప్రజాజ్యోతి)** అంతర్జాతీయ ఓపెన్ ఆల్-స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ (కుంగ్ ఫూ,కరాటే, టేక్వాండో) పోటీల్లో ది మాస్టర్ మైండ్ స్కూల్,గోపనపల్లి బ్రాంచ్ విద్యార్థులు ఆదివారం సత్తా చాటారు.అండర్-14 విభాగంలో రుషిత,సాయి వర్ష,నైనికా,భవిత,రోహిణి,వశిష్ఠ,వినయ్ గోల్డ్ మెడల్స్ సాధించారు.ఈ సందర్భంగా కరాటే మాస్టర్ గట్టుఇప్పలపల్లి గ్రామ వాస్తవ్యులు మహేష్ మాట్లాడుతూ...విద్యార్థులు ఎంతో కష్టపడి సాధన చేసి అంతర్జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్స్ సాధించడం గర్వంగా ఉందన్నారు.పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ సహకారం వల్లనే ఇది సాధ్యమైందని,భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తామని మాస్టర్ తెలిపారు.విజేతలను పాఠశాల యాజమాన్యం రాజు,ప్రిన్సిపాల్ కృష్ణవేణి,పీఈటీ ప్రశాంత్ అభినందించారు.

# మాలల చలో సెక్రటేరియట్ ఉద్రిక్తం

**వికారాబాద్ జిల్లా నుంచి భారీగా తరలివెళ్లిన మాలలు**

**వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బి.వెంకట్**





**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి)** ఆగస్టు 31 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రం నుంచి భారీగా సెక్రటేరియట్ ముట్టడికి బయలుదేరిన మాలలు రోస్టర్ విధానాన్ని సవరించాలని,విద్యా--ఉద్యోగ అవకాశాల్లో మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని నివారించాలని,జీవో నంబర్ 99ను వెంటనే రద్దు చేయాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఇచ్చిన పిలుపు మేరకు వికారాబాద్ జిల్లా నుంచి మాలలు భారీగా హైదరాబాద్‌కు తరలివెళ్లారు.సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బి.వెంకటేష్ పాల్గొన్నారు.పోలీసులు అడ్డుకున్నప్పటికీ పలువురు నిరసనకారులు ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకుని హైదరాబాద్‌లోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు.జిల్లా అధ్యక్షులు బి.వెంకటేష్‌తో పాటు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్‌ను సికింద్రాబాద్--ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు నాయకులు తెలిపారు.పోలీసులు,నిరసనకారుల మధ్య జరిగిన తోపులాటలో మాల మహానాడు జాతీయ అధికార ప్రతినిధి దార సత్యం గాయపడగా,చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బి.వెంకటేష్ మాట్లాడుతూ.రోస్టర్ విధానంలో 20లోపు రెండు రోస్టర్ పాయింట్లను మాలలకు కేటాయించాలని, జీవో నంబర్ 99ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మాల గ్రూప్--3లోని 26 కులాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపేందుకు వచ్చిన మాలలపై పోలీసులు దాడి చేయడం దుర్మార్గమని ఆయన ఆరోపించారు.మహిళా నిరసనకారులను మహిళా పోలీసులతో కాకుండా అరెస్టులు చేయడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు.మాలలపై జరిగిన పోలీసుల చర్యలను ప్రజాస్వామికవాదులు ఖండించాలని పిలుపునిచ్చారు.రోస్టర్‌ను సవరించకపోతే రానున్న అసెంబ్లీ సమావేశాల సమయంలో తమ ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని మాల మహానాడు నాయకులు హెచ్చరించారు.ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలో నల్ల బ్యాడ్జీలు ధరించి డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాల ఎదుట నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్కేపల్లి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు కడుమూరు రాజు,ఎడ్ల సురేష్,జిల్లా అధికార ప్రతినిధి ఆర్.రాములు,రాష్ట్ర ఉపాధ్యక్షులు అనంతరాములు తదితర జిల్లా,మండల నాయకులు పాల్గొన్నారు.జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో మాల మహానాడు నాయకులు,కార్యకర్తలు సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి తరలివచ్చారు.

## కానిస్టేబుల్ బలవన్మరణం...

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ప్రేమ విఫలమవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ ఏఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.వివరాల్లోకి వెళితే.. తిరుమలనగర్‌లో నివసించే నిభాష్ (25) పెట్లబుర్జులో ఏఆర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. గత కొంతకాలంగా అతను ఓ యువతిని ప్రేమిస్తున్నాడు. పెళ్లి చేసుకోవాలని భావించిన నిభాష్‌కు యువతి కుటుంబ సభ్యుల నుంచి నిరాకరణ ఎదురైంది. వారు వారి పెళ్లికి అంగీకరించకపోవడంతో నిభాష్ తీవ్ర మనోవేదనకు గురయ్యాడు.ఈ క్రమంలోనే రాత్రి తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే, ఆత్మహత్య చేసుకునే ముందు ఈ విషయాన్ని తన స్నేహితులకు వాట్సాప్ ద్వారా తెలియజేశాడు. ఉదయం అతని స్నేహితులు ఇంటికి వచ్చి చూడగా, నిభాష్ విగతజీవిగా వేలాడుతూ కనిపించాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ప్రేమ వ్యవహారమే ఈ ఆత్మహత్యకు ప్రధాన కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు

### క్షుద్రపూజల నెపంతో వ్యక్తి హత్య

హైదరాబాద్ నగరంలో మరో ఘోరం వెలుగుచూసింది. క్షుద్రపూజలు చేస్తున్నాడనే అనుమానంతో 55 ఏళ్ల వ్యక్తిని దుండగులు కిరాతకంగా హత్య చేశారు. చంపాపేట పరిధిలోని గుండాల షా బాబా రోడ్డులో ఆదివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. మృతుడిని మెహబూబ్ అలీ సాహెబ్ అలియాస్ ఉమర్‌గా పోలీసులు గుర్తించారు.ఈ హత్యపై సమాచారం అందుకున్న ఫలక్‌నుమా పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు లోతైన దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సోమవారం పోస్టుమార్టం ప్రక్రియ ముగిసిన అనంతరం భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు.ఈ ఘటనపై ఎంఐఎం నేతలు తీవ్రంగా స్పందించారు. మృతుడి సోదరుడిని, ఇతర కుటుంబ సభ్యులను వారు పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్‌లో ఏఎస్పీ జావేద్ అలీ, సీఐలతో సమావేశమై చర్చించారు. ఈ హత్యలో ప్రమేయం ఉన్న నలుగురు నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎటువంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా దర్యాప్తును పారదర్శకంగా చేపట్టాలని, సాక్షులకు రక్షణ కల్పించాలని కోరారు. నగరంలో పెరుగుతున్న నేరాల దృష్ట్యా పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఉపాధి హామీ మొక్కల పంపిణీలో అక్రమ వసూళ్లపై విచారణ

**లబ్ధిదారులకు వసూలు చేసిన నగదు తిరిగి అందజేత**

**ఇకపై అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అధికారుల హెచ్చరిక**

**చింతపల్లి:** ఉపాధి హామీ పథకం కింద మొక్కల పంపిణీకి సంబంధించి లబ్ధిదారుల నుంచి అక్రమంగా నగదు వసూలు చేశారన్న ఆరోపణలపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ చేపట్టారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం లోతుగడ్డ పంచాయతీ పరిధిలోని చెరపల్లి గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది.అక్రమ వసూళ్లపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఏపీడీ. ఆర్ వెంకటరావు. ఏపీవో రాంప్రసాద్.ఆధ్వర్యంలో విచారణ నిర్వహించారు. విచారణలో లబ్ధిదారుల నుంచి నగదు తీసుకున్న విషయం వాస్తవమేనని నిర్ధారణ కావడంతో, వసూలు చేసిన నగదును సంబంధిత లబ్ధిదారులకు పెద్దలు, సమక్షంలో గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి నిరుద్యోగుల సంఘం కో కన్వీనర్ డి కుర్మారావు (రాజు) పిసా కమిటీ సెక్రటరీ ప్రసాద్ వార్డ్ నెంబర్ బి వెంకట్ గ్రామ పెద్దలు డి రాంబాబు నూకరాజు తదితరుల సమక్షంలో నగదును లబ్ధిదారులకు తిరిగి అందజేశారు.ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులు, మొక్కల పంపిణీ తదితర కార్యక్రమాల్లో లబ్ధిదారుల నుంచి ఎలాంటి అక్రమ వసూళ్లకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు హెచ్చరించారు. ప్రభుత్వ పథకాల

# ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్

**రాజు గౌడ్, నరేష్**



**బషీరాబాద్, ఆగస్టు 31, ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం దామర్‌చెడ్ గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు కొవ్వూరు నరేష్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, రాజు గౌడ్, నరేష్, హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కె నరేష్ సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్‌ను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కల సాకారం అవుతోందన్నారు. నరేష్ నూతన గృహంలోకి అడుగుపెట్టడం సంతోషకరమైన విషయమని, ఆయన కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు ఛలో హైదరాబాద్

**మహా ధర్నా ను విజయవంతం చేయాలి**

**పీఆర్టీయూటీఎస్ మండలం అధ్యక్షుడు కే. మాణిక్యం పిలుపు**



**ధారూర్, ఆగస్టు 31( ప్రజా జ్యోతి):** సీపీఎస్ రద్దు, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పింఛన్, పీఆర్సీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నాడు హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద పీఆర్టీయూటీఎస్ ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పీఆర్టీయూటీఎస్ మండల అధ్యక్షుడు కే.మాణిక్యం సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని గ్రంథాలయం నుంచి ఉదయం 8 గంటలకు ప్రత్యేక బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఘనంగా మండల విద్యాధికారి పదవి విరమణ కార్యక్రమం




**యాలాల్ ఆగస్టు 31 ప్రజా జ్యోతి** ఎంతో మంది విద్యార్థులను ఉన్నత ఉద్యోగులుగా తీర్చిదిద్దిన యాలాల మండల విద్యాధికారి మహిపాల్ రెడ్డి పదవి విరమణ కార్యక్రమం తోటి ఉద్యోగుల, పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం వెంకోబాఫంక్షన్ హాల్లో పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి మహిపాల్ రెడ్డి పుణ్య దంపతులకు పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు, తోటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ... ఉద్యోగం విషయంలో ఎక్కడ రాజీ పడకుండా తను పదవీ విరమణ వరకు ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారని పలువురు వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన మండల విద్యాధికారి మైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పదవి విరమణ పొందిన తర్వాత కాలం కూడా విద్యా వ్యవస్థ బలోపేతానికి అని నిత్యం సలహాలు సూచనలను అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు, బంధువులు, తోటి ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మహిపాల్, మాజీ పి ఆర్ టి యు మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటయ్యహనుమంతు ముదిరాజ్ అనిల్ గుప్తా మాజీ ప్రెసిడెంట్ భీమప్ప తదితరులున్నారు

# అప్పుల బాధ, అనారోగ్య పరిస్థితులతో వ్యక్తి ఆత్మహత్య



**యాలాల్ ఆగస్టు 30 ప్రజా జ్యోతి** అప్పుల బాధ ఒకవైపు, అనారోగ్య పరిస్థితులు మరోవైపు రెండు వెరసి ఓ నిండు ప్రాణం ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... యాలాల మండల పరిధిలోని జుంటుపల్లి గ్రామానికి చెందిన అంబటి శ్రీకాంత్ (24) గత కొంతకాలంగా అతిగా మద్యం సేవించడం వల్ల కడుపునొప్పి, అనారోగ్య పరిస్థితులతో సతమతమవుతున్నాడన్నారు. దానికి తోడు ఇటీవల పాత ఇంటి స్థానంలో కొత్త ఇంటిని నిర్మించడంతో అప్పుల బాధ ఎక్కువ కావడంతో ఆదివారం మోనోక్రోటోపాస్ పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయగా గమనించిన కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా, సోమవారం చికిత్స పొందుతూ వికారాబాద్ మిషన్ ఆస్పత్రిలో చనిపోయాడు. మృతుడి తండ్రి అంబటి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ హెచ్ ఓ విఠల్ రెడ్డి తెలిపారు.

# తెలంగాణ బీజేపీ కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**యూత్ కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలి**

**బీజేపీ జిల్లా నాయకులు మామిడి మధుసూదన్ రెడ్డి**



**మొయినాబాద్ : ఆగస్టు 31 (ప్రజా జ్యోతి)** తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ జిల్లా నాయకులు మామిడి మధుసూదన్ రెడ్డి అన్నారు. రాజకీయ విభేదాలను ప్రజాస్వామ్య పద్ధతిలో పరిష్కరించుకోవాల్సి ఉండగా, రాజకీయ కార్యాలయాలపై దాడులకు పాల్పడటం సరైన విధానం కాదని ఆయన పేర్కొన్నారు. బీజేపీ అంటే కేవలం ఒక పార్టీ కార్యాలయం కాదని, తెలంగాణలో కోట్లాది మంది ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే సంస్థ అని మామిడి మధుసూదన్ రెడ్డి అన్నారు. అలాంటి కార్యాలయంపై దాడి చేయడం తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీయడమేనని పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అరాచకం, దౌర్జన్యం పెరిగిపోయాయని ఆయన ఆరోపించారు. ప్రభుత్వాన్ని, పాలనను ప్రశ్నించే గొంతులను అణిచివేయాలని ప్రయత్నించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. రాజకీయంగా బీజేపీని ఎదుర్కోలేక, పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేక ఇలాంటి పిరికిపంద చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర బీజేపీ కార్యాలయంపై దాడికి పాల్పడిన యూత్ కాంగ్రెస్ నాయకులను పోలీసులు వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలని, ఘటనపై సమగ్ర విచారణ జరిపి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బీజేపీ కార్యకర్తలు ఇలాంటి బెదిరింపులకు ఏమాత్రం భయపడరని మామిడి మధుసూదన్ రెడ్డి స్పష్టం చేశారు. ఒక్కో బీజేపీ కార్యకర్త వెయ్యి మందిగా మారి కాంగ్రెస్ దౌర్జన్యాన్ని ప్రజాస్వామ్య పద్ధతిలో తిప్పికొడతామని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని, చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆయన కోరారు,

# విద్యా శాఖ అధికారులపై ఆవేదన వ్యక్తం చేసిన సర్పంచ్

**శిథిలా వ్యవస్థలో ఉన్న పాఠశాలను పట్టించుకోని అధికారులు**

**రాంపూర్ ప్రాథమిక పాఠశాల పరిస్థితిపై ఆరా తీసిన గ్రామ సర్పంచ్**





**తలకొండపల్లి,ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాల స్థితిగతులపై గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ సోమవారం ఆరా తీశారు.పాఠశాల తరగతి గదుల్లోకి పాము వచ్చిందన్న సమాచారంతో గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల-శ్రీశైలం యాదవ్ హుటాహుటిన పాఠశాలకు వెళ్లి పరిస్థితిని పరిశీలించారు.పాఠశాల భవనం ఎన్నో ఏళ్లుగా శిథిలావస్థకు చేరిందని,ఆ గదుల్లోకి పాములు,తేళ్లు,బండ చీలికలు (జెర్రులు) వంటి విషపురుగులు వస్తున్నాయని గతంలోనే ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు,అంగన్వాడీ టీచర్లు తన దృష్టికి తీసుకొచ్చారని సర్పంచ్ తెలిపారు.ఈ సమస్యపై మండల విద్యా శాఖ అధికారులకు ఎన్నోసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాలలో చిన్నారులు చదువుకుంటున్నారని,వారికి ఎలాంటి ఆటంకం కలగకుండా శిథిలావస్థలో ఉన్న భవనాన్ని కూల్చివేసేందుకు అనుమతి ఇచ్చి,సమస్యను వెంటనే పరిష్కరించాలని విద్యా శాఖ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వట్టెల నిర్మల-శ్రీశైలం యాదవ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పావని,అంగన్వాడీ టీచర్లు పద్మ,లక్ష్మీదేవి,ఆయాలు సునీత, నాగమణి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముషరాంబాగ్ హై లెవెల్ బ్రిడ్జిని ప్రారంభించిన ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి





**ఉప్పల్ ఆగస్టు 31 ప్రజాజ్యోతి** హైదరాబాద్ మూసీ నదిపై అంబర్‌పేట - దిల్‌సుఖ్‌నగర్ మార్గంలో కొత్తగా నిర్మించిన ముసారాంబాగ్ హై లెవల్ బ్రిడ్జిని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ఘనంగా ప్రారంభించారు.అనంతరం ప్రజాప్రతినిధులతో కలిసి బ్రిడ్జిని పరిశీలించారు. బ్రిడ్జికి సంబంధించి అధికారులు ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను తిలకించారు.400 మీటర్ల పొడవైన ఈ ముసారాంబాగ్ బ్రిడ్జిని రూ. 52 కోట్లతో నిర్మించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వసలహాదారులు వి.హనుమంతరావు, మధుయాష్కీ ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ అసదుద్దీన్ ఓవైసీ శాసనసభ్యులు కాలేరు వెంకటేష్ , మల్‌రెడ్డి రంగారెడ్డి గణేష్, నవీన్ యాదవ్ తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.